ఆంధ్రసచిత్రవార

# పత్రిక





స్వతంత్ర
దినోత్సవ
సంచిక

16-8-63
25 నయాపైసలు




నటి విజయలక్ష్మి.
(ఫొటో: ప్రభాకర్)



తప్పక చూడండి!
ప్రసాద్ ఆర్టుపిక్చర్సు
చిత్రం
పునర్జన్మ
నవయుగ
నిర్మాత. ఎ.వి.సుబ్బారావు + స్క్రీన్‌ప్లే-దర్శకత్వం. కె. ప్రత్యగాత్మ




ఆర్. డి. ఆర్. 60
3 బ్యాండ్లు, 6 వాల్వులు



మోడలు నెం. టి. ఆర్. 801బి.
8 ట్రాన్సిస్టర్స్, 2 బ్యాండ్లు



ఆర్. డి. ఆర్. 59 ఎ.
6 వాల్వులు, 5 బ్యాండ్లు



మోడలు ఆర్. డి. ఆర్. 63
8 వాల్వులు, 8 బ్యాండులు,
3 స్పీకర్లు, 2 టోన్ కంట్రోల్స్

స్వాతంత్ర్యా దినోత్సవ శుభ సమయమున
మా హృదయపూర్వక అభినందనలు
సులభ వాయిదాలలో అద్దె కొనుగోలు
పద్ధతిలో రూ. 15/-కే

# ప్రపంచ ప్రఖ్యాత రేడియో

# "రాడార్" ను పొందండి

(జర్మన్ డిజైన్)

## మా సులభ పద్ధతిద్వారా నేడే ఒక రేడియో కొనండి

## తక్కువ ప్రారంభపు చెల్లింపు: తక్కువ వాయిదాలు:

### మా "రాడార్" రేడియో స్కీములో సభ్యులుగాచేరి రు. 38 లాభం పొందండి

1. ఈ స్కీములో ఒక 6 వాల్వులు, 3 బ్యాండులు గల ఎ. సి. రేడియో లేక ఇతర నమూనాలు, ట్రాన్సిస్టర్లు కూడా గలవు. 6 వాల్వులు, 3 బ్యాండులు గల ఎ. సి. రేడియోలు మరియు ట్రాన్సిస్టర్లు రు. 354 నుంచి రు. 796 వరకు వివిధ మోడల్సులలో గలవు.

2. రు. 15/–వంతున 20 నెలసరి వాయిదాలు. ప్రతి నెల 10 వ తేదీలోగా చెల్లించవలెను. కంపెనీ పేర రు. 15–00 మనియార్డరు చేసినవారికి మాత్రమే కంపెనీ సామువుస్తకము పంపబడును. సొమ్ము ముట్టిన వెంటనే అధికార పూర్వకమైన కంపెనీ స్టాంపు రశీదు మీకు ప్రతినెలా పంపబడును.

3. ఈ స్కీములోని లాభములను పొందుటకు వాయిదాలను సక్రమముగా చెల్లించవలెను.

4. నెలసరి వాయిదాలు పూర్తిగా చెల్లించిన పిదప మాత్రమే రేడియో యివ్వబడును.

5. ముందుగా రేడియో పొందవలెనని కుతూహలంగల వారు రేడియో ధరలో సగం ముందుగా చెల్లించి మిగతా సైకమునకు, హైద్రాబాద్, సికింద్రాబాద్ పట్టణములలో స్థిరనివాసము గలవారి మంచి జమానతు యివ్వవలసి యుంటుంది.

6. మావద్ద "రాడార్" జర్మన్ డిజైన్ రేడియోలు మాత్రమే గలవు.

7. వాయిదా లన్నింటిని పూర్తిగా చెల్లించిన తరువాత మెంబర్లందరికి (ఇదివరకే రేడియో తీసుకొన్నవారు మినహా) వారు కోరుకొన్న రేడియో పూర్తిగా అన్ని వాయిదాలు చెల్లించినతరువాత యివ్వబడును.

8. స్కీముయందలి రేడియో లన్ని పూర్తిగా గ్యారంటీ చేయబడినవి.

9. స్కీము అమలులో ఉన్నప్పుడుగాని లేక పూర్తి అయినతర్వాత గాని మెంబర్లు డబ్బు వాపసు కోరుకొనుటకు వీలు లేదు. డబ్బు వాపసు ఇవ్వబడదు. మెంబర్లకు రేడియోలు మాత్రమే యివ్వబడును. ఏ మెంబరైన స్కీములోని రేడియో కాక పెద్ద మోడల్సు కోరుకొంటే యెడల, వాటికి ధరలోని వ్యత్యాసాన్ని చెల్లించి పొందవచ్చును.

10. ప్రతి నెలా 10 వ తేది దాటిన పిదప వచ్చు మొదటి ఆదివారం ఉదయం 11 గంటలకు కంపెనీ కార్యాలయంలో హాజరైన మెంబర్లచే డ్రా కలపబడును.

11. సభ్యులుగా చేరినవార్కి మాత్రం ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడును.

12. మా స్కీములో భారతదేశ మందలి అన్ని ప్రాంతములవారు సభ్యులుగా చేరినారు. రేడియోలు యిన్స్యూరుచేసి సభ్యులకు జాగ్రత్తగా రవాణా చేయబడతాయి. రవాణా చార్జీలు సభ్యులే భరించవలసి యుంటుంది.


13. రేడియోలు అన్నింటికి గ్యారంటీ కార్డులు యివ్వబడును.


పూర్తివివరాలకు: **మార్స్ రేడియో సేల్స్ అండ్ సర్వీస్**

రాష్ట్రపతి రోడ్ – సికింద్రాబాద్.

ఫోన్: 73340

CONFIDENCE






# ప్రథమ సాధనము

చర్మ ఆరోగ్యానికి మరియు సౌందర్యానికి
సింథాల్ యాథిమైన సాధనము. సింథాల్
యందున్న అద్భుత క్రిమి విరోధకమైన
జి-11* శిశువుయొక్క సున్నితమైన చర్మమును,
దానిమీద సామాన్యంగా పెరుగుచుండే లక్షలకొలది
క్రిముల బారినుండి కాపాడును...చర్మ పొడలను,
ఉక్కపోతను, బట్టరాపిడివల్ల కలిగే
చర్మరేగుడును పోగొట్టి నిరోధించును.

మనోల్లాసకరంగా పరిమళ మొనర్చబడిన
సింథాల్ చాలా సౌమ్యమైనది, శుభ్రపరచుచూ
రక్షణనిచ్చును... అది కళ్లకు హానిచేయనిది...
శిశువులుగల గృహమందు ఉండవలసినది.




భోగము కలిగించే సబ్బు,
దుర్గంధమును తొలగించును కూడా

సంపూర్ణ రక్షణకోసం, మనోహరమైన సువాసనగల, దుర్గంధమును
తొలగించే, శమనకరమైన జి-11తో గూడిన గోద్రెజ్
సింథాల్ టాయిలెట్ పౌడర్ వాడండి.

* "జి-11 ఏమిటి" అనే ఉచిత సంపూర్ణ పుస్తకము కొరకు గోద్రెజ్,
బొంబాయి-12 కు వ్రాయండి.

* ఎల్. గివాడాన్ కంపెనీ యొక్క ట్రేడ్ మార్కు

Godrej గోద్రెజ్ సబ్బులలో ఉత్తమనామము

[illegible]

## భారీయెత్తున దేశరక్షణకు
## ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి



Suvarna

# ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు
**దేశోద్ధారక కాశీనాథుని**
**నాగేశ్వరరావు పంతులుగారు**

*

శుక్రవారం : 16—8—63
శోభకృన్నామ సం॥ శ్రావణ మాసం॥ బహుళ ద్వాదశి
సంపుటము 55 సంచిక : 50

స్థాపితము :
**1908**

*

ముఖ్య సంపాదకుడు
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

## ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా. రూ. 13.00 ఇతర దేశాలు: ఓడమీద (Sea Mail) రు. 20.00. (విమానం ద్వారా (Air Mail). బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా 135.00.)

*

విడి ప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13.0.0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
**7. తంబుచెట్టి వీధి. మద్రాసు-1**





స్వాతంత్ర్య దిన సంబరాలు

# మనలో మాట

ప్రతిసంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో వెలువడే సంచికను బాలబాలికల ప్రత్యేక సంచికగా వెలువరిస్తున్నాము. ఈ ఏడు శ్రీ కృష్ణజయంతి కూడా స్వతంత్ర దినోత్సవానికి దగ్గరగా (12 వ తేదీ!) వచ్చింది. అందుచేత ఈ వారం ఆంధ్రసచిత్రవారపత్రికలో ఈ పండుగకు ఉచితమయిన శీర్షికలు కొన్ని వేస్తున్నాము!

ఈ ఆగస్టు 15 మన చరిత్రలో అతి ముఖ్యమయినది. నిజంగా మన దేశ స్వాతంత్ర్యాన్ని అప్రమత్తతో కాపాడుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి కాని దేశ ప్రజల ధైర్యోత్సాహాలు చివరకు విజయం సాధించి తీరుతాయని వేరే చెప్ప నక్కరలేదు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులందరికీ మా శుభాభివందనలు!

* * *

శ్రీ వి.ఎ.కె. రంగారావుగారు కృష్ణ జయంతికని 'దశావతారమాల' (18, 19 పేజీలు), బాలబాలికల సంచికకని 'త్యాగరాజకృతి స్వరకల్పన' ఒకటి (54, 55 పేజీలు) ఇచ్చారు. పద్యాలలో ఛందస్సు అంత శాస్త్రీయం అనిపించకపోయినా దశావతారాల శీర్షిక పాఠకులకు నచ్చుతుందని నమ్ముతున్నాము.

* * *

'రంగూ-మంగూ' బొమ్మల కథ వేసిన శ్రీ జయదేవబాబుగారు ఎమ్. ఎస్ సి I క్లాస్‌లో పాసయ్యారని తెలుపటానికి సంతోషిస్తున్నాము.

27 వ పేజీలోని బొమ్మల నుడికట్టు జవాబులు వచ్చేవారం ప్రచురిస్తాము.

# లోకంపోకడ




"నన్ని అతుకుల పాంటు వేసుకుని ఆఫీసుకు వెళ్ళమంటావా!"

"ఏం! నేను 14 కారట్ల బంగారం గాలు నేసుకోటంలా! అలాగే మీరూ ఈ పాంటేసుకు మహారాజుగా ఆఫీసు కెళ్ళొచ్చు."


# విషయానుక్రమణిక


కథలు :
వంట గది వీరుడు — 14
రంగూ-మంగూ (బొమ్మలకథ) — 32

సీరియల్ కథలు :
ప్రేమకు పగ్గాలు — 12
కొలంబా — 20

ప్రత్యేక శీర్షికలు :
దశావతారమాల — 18
ఇది మీకు తెలుసా? — 24
బొమ్మల నుడికట్టు — 27
త్యాగరాజ కీర్తన — 54

శీర్షికలు, వ్యాసాలు, సినిమా:
ఊవెన్ కార్టూన్ — 6, మ్యాడ్‌ల్లీ లేఖ— 7, రాజధానికబుర్లు — 9, పరాగమాల, అవీ ఇవీ అన్నీ; చెల్లాయికి బుద్ధులు (గేయం)— 11, పాప ఆపాట (గేయం)—15, వివిధ ప్రాంతాల వింతలు—21, చదువుల్రావు — 23, మబ్బు గుర్రం (గేయం) — 25, తెరమీద - తెర వెనుక—28, వారఫలాలు—40.


పోలీసుల కలహం
దొంగలకే లాభం!
మొరార్జీ
మంచి
వాడు
మొరార్జీ
పెద్ద
వాడు
మీ మందిరిగా
మా భేదాలు
ప్రచారం
చేసుకోటం
లేదులే!
బంగారం
ధర
సవర్ణ నియంత్ర
ణ విజయ
వంతమైంది!
మరి
బంగారం ధర
అలాపెరుగు
తోందేం
సంగతేమిటి?
అప్పుడు
ఆయుధ
సహాయం
ఇప్పుడు
భలే
భలే!

# బజారున పడుతున్న కాంగ్రెస్:
# శ్రాద్ధకర్మగా మారిన 'అమెరికావాణి' ఒప్పందం

శ్రీ శర్మ

శనివారం ఇక్కడ వానలు కురుస్తున్నాయి. పంజాబ్, రాజస్థాన్‌లలో వాళ్ల ఆశలు ఇప్పు డిప్పుడే తొలకరిస్తున్నాయి

ప్రధాన మంత్రి ఇటీవల హైదరాబాదులో చేసిన ప్రసంగాల మీద దేశంలోని పత్రికలు కొన్ని వాళ్ళ చేసుకున్నాయి విమర్శిస్తూ వ్యాఖ్యానించాయి పన్నుల వ్యతిరేకోద్యమాన్ని విమర్శిస్తూ మన ప్రధాన మంత్రి ఇలాంటి ఉద్యమంవల్ల శత్రువులకు బలం కల్గుతుంది అన్నారు నిజంగా నికార్సయిన మాట చెప్పారు బాగానే ఉంది మరి ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఒరిస్సాలలో కాంగ్రెస్ పార్టీలో వాళ్ళే ఒకాళ్ళ పడి కొట్టు కున్నంత పని చేస్తుంటే కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఎందుకు చూస్తూ పూరుకున్నట్లు? జీవన వ్యయం పెరిగిన దరిమిలా ఇన్ని రాజకీయ పక్షాలు ఐక్యకంఠంతో పన్నుల భారాన్ని నిరసిస్తున్నా యనేది రెండో ప్రశ్న పోయిన పలుకుబడిని కమ్యూనిస్టులు తిరిగి సంపాదించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అనవచ్చు

కాని వాళ్ళలా ప్రయత్నించే అవకాశాన్ని మన ప్రభుత్వం ఎందుకు కల్గించినట్లు? పన్నుల ఆధిక్యాన్ని గురించి కాని, దాని ఫలితాన్ని గూర్చి తీర్పు ఇచ్చేందుకు కాంగ్రెస్ మంత్రులకు ముఖ్యంగా మన ప్రధాన మంత్రికి పొక్కు లేనే లేదు కారణ మేమంటే ఈ పెద్దలంతా ప్రభుత్వ కార్లలో తిరుగుతారు అందువల్ల పీల్లవరికి ఆఖ రికి వాళ్ల కార్ల కుపయోగించే పెట్రోలు ధర ఎంత పెరిగిందో కూడా తెలియదు

అంతేకాక ఇంకో రూపంలో కూడా సమస్యల్ని పరిశీలించాల్సి ఉంది పునాదిరాళ్ళు వేయటం (శంకుస్థాపనం) భవనాలకు ప్రారంభోత్సవాలు చేయటంలాంటి ఉత్సవ కార్యక్రమాలతో మంత్రులు పెంచుతున్న దుబారా ఏవిధంగానూ అలుపు కాలేదు ఈమధ్య ఓ ఉపమంత్రిణి ఒకానొక్క 'ఆదివర్సు' తలమీద టోపీ పెడుతున్నట్లు ఫోటో ఒకటి తీశారు ఇంకో మంత్రి శ్రీ జగజ్జీవనరాం దండం విమానాశ్రయంలో ఏ మూల ఎక్కడో ప్రారంభం చేశారు అందుకో పాటో అందరూ రొట్ట నిర్బంధ పొదుపు అనుకూలంగా శ్రీ బలరాం భగత్ మద్రాసులో ఉపన్యసిస్తుంటే ఓ బొమ్మ తీశారు అసలింతకీ సమస్య ఏమిటంటే మహా ఘనత వహించిన ఈ పెద్ద లందరు చేస్తున్న ఘనకార్యాలు ఉదారంగా జరుగుతున్నవా లేక మళ్లీ ప్రజల కష్టార్జితానికి కొన్ని ఖర్చు తగిలిస్తు న్నారా? అదే నిజమైతే ఈ మంత్రుల గొప్ప దనం కోసం పన్ను విధించేవా రెందుకు బాధ పడాలిటా!

అన్నట్లు జ్ఞాపకం వచ్చింది. శ్రీమతి తార కేశ్వరీసిన్హా శ్రీ దేశాయి వారి స్వర్ణనియంత్రణంమీద ప్రసం గిస్తూ, భారతదేశంలోకి బంగారం దొంగ రవాణా చేస్తున్న చైనా వాళ్లకు ఈ నియంత్రణవల్ల బాగా దెబ్బతగిలిందన్నారు. ఆమె ఇంతటి మహా సత్యాన్ని కనుక్కున్నందుకు మన ప్రధానమంత్రి నిజంగా సంతోషంతో భుజాలు చరుచుకోవాల్సిందే. భారత్-చైనా సరిహద్దుల్లో భారత దేశంలోకి బంగారు దొంగతనంగా రవాణా ఔతోందన్నమాట ఇన్నాళ్ళనుంచి ప్రపంచం మహా

—47 వ పేజీ చూడండి



రాష్ట్రపంచాయితీ, వ్యవసాయమంత్రుల సమావేశం ఈ నెల 2 న ఢిల్లీలో జరిగింది. ఆ సమావేశంలో కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పాటిల్ ప్రసంగించారు.

# కోలాహల నగరమైన రాష్ట్ర రాజధానీనగరం

ఈ వారం అంతా సందడిగానే ఉంది. తొక్కిస లాడే కార్యక్రమాలు, వూపిరి సలపని కార్యకలాపాలు, భారత రిపబ్లిక్ అధ్యక్షులు వచ్చి ఉండటమే గాకుండా భారత ప్రధానమంత్రి గూడా ఓ వారం రోజులపాటు విశ్రాంతికని హైదరాబాదు వచ్చారు అయితే ఆయనకు విశ్రాంతి ఎక్కడ ! ఒక్క క్షణం తీరుబడి కాల, ఉపన్యాసాలు, ఉద్ఘాటనల సమయం తీసేస్తే కాస్త తెరపిగా నన్ను కూర్చో టానికి వీల్లేకండా, కాంగ్రెసువాదులు, తమ అంతః కలహాలను గురించి ఆయనతో మొరపెట్టు కోవటం. ఇంకా ఆయనకు బాగా చిరాకు కలిగిం చేది ఆయన కేమిటి, మనందరికీనూ కూడా. చైనా కృతఘ్నులు, మళ్లీ దండయాత్రకు సంసిద్ధు లవుతున్నారనే వార్త రావటమూనూ, ప్రధానమంత్రిగా ఆయనకున్న బాధ్యతలతోపాటు దేశంలో కాంగ్రెసు సంస్థ ఏమయిపోతుందో అనే బెంగ కూడా ఉండె ! ఆ సంస్థను ఇంకా పతనంగాకుండా చూడాలంటే ఏమిచెయ్యాలా అనే విషయాన్ని కూడ ఆయనగారే ఆలోచించారు, మద్రాసు ముఖ్యమంత్రి అమాంతం వచ్చిపడ్డాడు, ఆయనతో సంస్థ భవి ష్యత్తును గురించి సుదీర్ఘమైన సమాలోచనలు కూడా జరిపారు. పైగా శాసనసభా సమావేశాలు కూడా ప్రారంభ మయినాయి. ఉభయ శాసనసభా సమావేశంలో ఉపన్యసించటం, వెంటనే బహిరంగ సభకు హాజరు కావటం, ఉల్లాసం, ఉత్సాహం తగ్గిపోయినా, యధారీతిగా అన్ని కార్యక్రమా ల్లోనూ పాల్గొంటూనే కాలక్షేపం చేశారు ఈ నగరంలో ఎండా వానలు ఇట్టే వచ్చేసి అట్టే పోతూ ఉంటాయి. ఏదీ కూడా నిలకడగా, ఈ సీజనులో అంటిపెట్టుకుని ఉండవు బహిరంగసభ గంటకు ప్రారంభమవుతుందనగానే, తీర్థప్రజ లాగ వచ్చేస్తున్నారు నిజాం కాలేజీ ఆవరణలో ఆ జనానికి అంతేలేదు బారులు తీర్చి, పరుగు లెత్తుకుంటూ వస్తున్న మనుష్యులు ముందుకు వెళ్లిపోతున్నారే గాని, జన ప్రవాహం మాత్రం అట్లాగే సాగిపోతున్నట్లు కనిపిస్తూనే ఉంది

ఆరున్నర కావస్తోంది పండిట్ నెహ్రూ వచ్చే సమయం. నిర్మలంగా ఉన్న ఆకాశం నల్ల కప్పే సింది నిమిషాలమీద దట్టంగా ఉన్న నల్లటి మేఘాలు పల్చబడి తెల్లగా అయిపోయినాయి. వాన చినుకులు గబగబ ప్రారంభ మయినాయి. నెహ్రూ ఉపన్యాసం ప్రారంభమయి, అప్పటికి కొద్ది నిముషాలు మాత్రమే అయింది. ఈ వానకు భయపడితే ఎలాగు అని ఛలోక్తిగా అన్నారు. ఆయన నోటి వెంబడి ఏమాట వచ్చినా హర్ష ధ్వానాలే. ఆయన వేదికమీదికి వచ్చి, ఈ అశేష ప్రజానీకానికి చేతులు జోడించి నమస్కరిస్తుంటే అంతా ఉద్రిక్తులయి వెర్రిగా పండిట్ నెహ్రూ జిందాబాద్ అని అరిచేశారు. ఆయనమీద ప్రజల కున్న భక్తి విశ్వాసాలు అనిర్వచనీయాలు. ప్రజల మీద ఆయనకున్న ప్రేమాభిమానాలు అర్థంకానివి. ఇంతమంది జనం గూడా ఆయన ఏమి చెపుతాడో విందామనే ఆసక్తి కంటే, ఆయన్ను ఒకసారి చూసిపోదామనే ఆవేదనతో వచ్చినట్లు స్పష్టంగా కనబడుతూనే ఉంది. ఆయన చెప్పిచోట్ల ఉపన్యసిం చిన [illegible] ప్రభుత్వం [illegible] యుగా ట్లున్నాయి, వాటిని కాదనరేము, ఉన్నాయని విమ ర్శిస్తూ కూర్చుంటే సరిపోతుందా ! అందులో ఇప్పుడు మన దేశంమీద దండెత్తటానికి ఉత్తర సరిహద్దుల్లో శత్రువులు పొంచి చూస్తుంటే, మనం యిక్కడ ఒకర్నొకరు విమర్శిస్తూ కూర్చో వటమేనా ? ప్రభుత్వంవారు చెయ్యాలసింది చేస్తు న్నారా ? సినదినాభివృది చెందుతున్న ప్రజల యిక్కట్లు తీర్చేవారెవరు ? తీరే దెప్పుడు ! దేశంలో సంభవించిన ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజల నిస్సహాయులై భయాందోళనలు చెందు తున్న ఈ సమయంలో ఇంకా వారిమీద రకరకాల భారాలు మోపటం సమంజసమా ! కాక చేసే దేమిటి ! ఇలాంటి ప్రశ్న లెన్నో ఉదయిస్తాయి. నేము భారత రిపబ్లిక్ అధ్యక్షులవారిని కలుసుకున్న ప్పుడు మాటల ప్రస్తావనలో వారన్నారు ప్రభుత్వం వారుగాని, వ్యక్తులుగాని తప్పని తెలిసి యే పని చేయరు. ఏపని ఎవరు చేసినా అది సబబని నమ్మే చేస్తూ ఉంటారు. అవును ఇది సత్యమే ! మరి కాంగ్రెసు ప్రభుత్వాలమీద రోజు రోజూ వస్తున్న విమర్శలకు అంతులేకుండా ఉంది కొన్నింటిని పెద్దలే ఒప్పుకుంటున్నారు కూడా కనీసం ఆ ఒప్పుకుంటున్న లోపాలైనా సరిచెయ్య టానికి ఉద్యుక్తులు కాకపోతే ఎట్లాగు !

అన్నట్లు పండిట్ నెహ్రూకు విశ్రాంతి దొరకలే దనుకున్నాం. కాని సుమారు మూడు గంటలసేపు మాత్రం చీకూ, చింతా లేకుండా హాయిగా కాల క్షేపం చేశారని చెప్పచ్చు రవీంద్రభారతిలో అభి జ్ఞాన శాకుంతలము, సంస్కృత నాటకం ప్రద ర్శన జరిగింది దాన్ని తిలకించటానికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణగారు, ప్రధానమంత్రి నెహ్రూ గారు విచ్చేశారు. చివరిదాకా ఉండి నటీనట సాంకే తిక వర్గంతో కలిసి ఫోటోలు కూడా తీయించు కున్నారు వీరిద్దరు ఈ నాటక ప్రదర్శనానికి వచ్చారంటే విశేషమే ! అసలు ఆ నాటకంలోనే ఉంది ఆ విశేషం. మొట్టమొదటి ప్రత్యేకత సంస్కృతంలో కాళిదాసు విరచితమైన ఆ నాట కాన్ని, స్టేజికి అనుగుణంగా సంక్షిప్తంచేసి ఆ భాష లోనే నటీనటుల్ని తరిఫీదు చెయ్యటం. శకుం తల నాటకం, ప్రజలకు సుపరిచితం కాబట్టి, సంభాషణలు సంస్కృతంలో ఉన్నా, ప్రేక్షకులు ఆ భాషను పూర్తిగా అర్థం చేసుకోకపోయినా, ఆనందించటంలో ఆశ్చర్యంలేదు. శ్రీ గీతా నృత్య కళా మందిర్‌వారు, విజయనగరం నుంచి వచ్చి ఈ ప్రదర్శన ఇవ్వటం, సాంప్రదాయాలమీద వారి కున్న భక్తి శ్రద్ధలకు నిదర్శనం. ఈ సంప త్కుమార్ బృందం దేశంలో పలుచోట్ల ప్రదర్శన లిచ్చి మన్ననల్ని పొందటమే గాకుండా 1961 సంవత్సరంలో కాళిదాస నాట్య సమారోహ సంద ర్భంగా ఉజ్జయినీలో జరిగిన అఖిలభారత నాటక పోటీలో, ప్రథమ బహుమతి కూడా సంపా దించుకున్నారు. సినిమాల్లో మాదిరిగా గతించిన విషయాన్ని స్ఫురణకు తెచ్చేలాగున నేపథ్యంలో ఛాయా మాత్రంగా దృశ్యాలు చూపించటం మరొక ప్రత్యేకత. సూర్యోదయం, సముద్ర తరంగాలు, మేఘావృతమైన ఆకాశం, స్టేజి మీదకు తీసుకురావటం మామూలు విషయం కాదు సిటన్నింటికి తగిన లైటింగ్ ఎఫెక్ట్స్ ఇస్తూ, సమర్థవంతంగా నిర్వహించిన శ్రీ హీరా సింగ్ అభినందనీయులు.

ఈ సంపత్కుమార్ కేవలం యీ బృందానికి నాయకత్వం వహించటమే కాకుండా వారుకూడా సుప్రసిద్ధ కళాకారులు. ఈ నాటకంలో వారు ప్రదర్శించిన జాలరి నృత్యం అత్యద్భుతం ఇంకా రకరకాల నృత్యాభినయాల ప్రదర్శనలు యిచ్చి మన సైనికుల్ని ఆహ్లాద పరచటానికి నేఫా, లడక్ ప్రాంతాలకు కూడా వీరు పయన మవుతున్నారు. కేవలం ఉత్తర హిందూ దేశంలోని సినీ కళాకారులకే యీ గౌరవం ఇంత వరకు దక్కింది. ఇప్పుడు మన తెలుగు కళాకారులు కూడా రణరంగంలో అహర్నిశలు ఇంతవరకు పోరా డిన మన సైనిక బృందాన్ని ఉత్తేజపరచటం, ఉత్సాహపరచటం ముదావహం

ఐ. ఎల్. ఎన్. ★

# వదంతులను వినకండి
# వదంతులను ప్రచారం చేయకండి

# సరాగమాల

వి ఎ కె రంగారావు

పురుష విరహం అరుదైన కవితా వస్తువు. ఎక్కడో కొన్ని క్షేత్రయ్య పదాలలోను, అన్నమయ్య పదాలలోను అరుదుగా తారసిల్లుతుంటుంది. ఈనాటి సినిమా పాటలలో కూడా పురుష విరహపు పాటలు ఉన్నా ఆనాటి పదాల భావ మాధుర్యము, శబ్ద సౌందర్యం వీటిలో ఉండటంలేదు.

"వెన్నెలలోనే వేడి యేలనో" (ఇలవేలుపు) వంటివే అధికంగా వినవస్తున్నాయి. (మరొక "వెన్నెల్లో వేండి పాటనే ఎన్నో నెలల క్రిందట తిరుపతి నుంచి చంద్రగిరి వెళ్తుంటే బి. జయరామరెడ్డిగారు నలుగురిచేత (బతిమాలించుకుని మరీ పాడారు) నేనా పాటను వ్రాసిన రచయితను విమర్శించటమూ లేదు. కృష్ణకుమారి, రేలంగి కలసి పాడిన సరదా గీతం సరిగా అదే ధోరణిలో ఉండాలి. పదంలా ఉంటే హాస్యాస్పదంగా ఉంటుంది. ఆ పదాల స్థాయిలో వ్రాయబడిన పాటలు వినిపించటానికి తగిన సన్నివేశాలు మన చిత్రాలలో లేవనే వే ననేమాట.

అయితే అసలు లేకపోలేదు. ఆరుద్రదో, కొన రాజుదో "రత్నప్రభ" లోని "నిన్న కనిపించింది," పింగళి వ్రాసిన "వెన్నెలలోని వేడి యేలనో" పెళ్లినాటి ప్రమాణాలలోనిది, ఇటువంటి పాటలు గుర్తుంచుకోదగ్గవే. రాధా భావం, గోపికా భావం ప్రేమభావాలు ఉత్తమోత్తమ మయిన వస్తువు లయినట్లే పురుష విరహం ధ్వనించటానికి అద్వితీయ మైనది కృష్ణ భావం అవటంలో ఆశ్చర్యం లేదు. ఈ పాటను గమనించండి.

ప. "రాదటే చెలీ రాధికా, రాధికా"

అ. ప. తీయని స్వరమై తేనియరవమై
మనసున మ్రోగే ముగ్ధవిపంచిక

చ. 1. వెన్నెల కాంతులు విరిసిన పూవులు
విరహతాపమై వేధించెనుగా
మందారములు మలయానిలములు
మురిపెము సేయుచు మరి మరి అడిగే ॥రా॥

చ. 2. రాతిరి దాటెను రాధ రాదాయెను
రాగముతీయక రవళే సేయక
వేణువు మౌనియై వేసరి పోయెను.
వేచిన రాదే వెతికిన లేదే ॥రా॥

పై పాటను పి. బి. శ్రీనివాస్ తమకే చేతనయినంత మెత్తగా, కొత్తగా, విరహమూ, విధురమూ మధురంగా మేళవించి పాడారు. ఆ కంఠంలో ఉన్న మార్దవం మనకున్న మరే పురుష కంఠంలోను పలకదంటే అతిశయోక్తి కాదనుకుంటాను. సాహిత్యం కూడ అతి సులభంగా ద్రాక్షాపాకంలా ఉన్నది. వాద్యానుసరణలో స్పష్టంగా వినపడేవి వీణ, సితార్. ఇంత సున్నితంగా, సుతారంగా, వెండి పువ్వుల్లో వెలుగు నవ్వులు ఒలకబోసినట్లుగా, ఈ వాద్యాలను వాయించిన దెవరు ? చిట్టిబాబు, జనార్దన్. వీరి గురించి మీకు బాగా తెలుసు.

ఇక జనార్దన్ సంగతి అంటారా ? అతని పేరు వినివుండరేమో కాని, అతని వాయిద్యాన్ని దాదాపు రెండు వందల తెలుగు పాటల్లో విని ఉంటారు.

మరొక ప్రత్యేకత. ఈ పాటకూ, దీని తరువాత పరిచయం చేయబడిన పాటకూ సంగీత దర్శకత్వం వహించింది చిట్టిబాబే. ఇంతకుముందు కచ్చేరీలలోను, రేడియో కార్యక్రమాలలోను, సాహిత్యాన్ని విడమరిచి ఒకోసారి మరచి కాకతాళీయంగా కొత్త జావళీ వరుసలు వినిపించినా సంగీత దర్శకత్వం అనే పేరుతో పాటలు రికార్డు చేయించడం యిదే మొదటిసారి. మరి వారి శాస్త్ర పరిజ్ఞానానికి వారి కచ్చేరీలు, "సామజ వరగమన" (జి. ఇ. 22794) వీణ రికార్డు తార్కాణ మయితే విదేశీ సంగీతం పరవళ్లతో వారికున్న స్నేహానికి ఈ రెండు పాటలూ నిదర్శనాలు.

రెండవ ప్రక్క యుగళగీతం. ఆ కంఠాలెవరివో తెలుసునా ? వూహించండి ! ఒక సూచన. ఆ కంఠాల కలయికలో వసంత కోలాహలం, వలపుల కుతూహలం, విరహాల హాలాహలం, వెన్నెలల మందానిలం ఒకేసారి వినిపిస్తాయి. తీయని నేర్పు, నెయ్యపు తీర్పు అందులోనే కనిపిస్తాయి. వెన్నవంటి మెత్తదనం, వెదురుబియ్యం వంటి బిరుసుదనం అందులోనే ఉంటాయి. ఇంకా చెప్పుకోలేక పోతే నేనే చెప్పివేస్తాను. ఆ కంఠాలు ఆమని కోకిలదీ, మదమరాళానిదీ ! కాదు. కాదు. మురిసే పూవుదీ, మొరసే తేటిదీ ! అబ్బే లేదు. పి. బి. శ్రీనివాస్‌దీ, జమునారాణిదీ !

ఈ పాటలో కొంత స్పానిష్ ఫ్లెమెంకో పద్ధతి ఉంది. మొదటనే వినిపించిన రామారావు ఆర్డికార్డియన్ హొంపులు, ఆపైన రామసుబ్బు వాయులీనపు సొంపులు, మధ్య మధ్య వైబ్రోఫోన్ సింగారాలు, బాంగ్ డ్రమ్స్ హంగామాలు, గిటారుల బంగారాలు, చివరిదాకా ఒకే సరదా, ఒకే సవ్వడి. ఒకే వడి. ఒకే వేడి. ఈ పాట వింటూ అనాలోచితంగా కాలితో తాళం వేయని వారికి నిజంగా 'ప్రైజు' ఇవ్వవచ్చు.

రెండు పాటలు ఆనందకుమార్ వ్రాసినవి. మొదటి పాట రచన బాగుంది. రెండవ పాట, వరసకు వ్రాయబడినట్లు తెలుస్తున్నది. కాని ఆ పాటల గుణదోషాలు నేను నిర్ణయించలేకపోతున్నాను. అంత చిత్రంగా ఉన్నవి. పాఠకులు మీరే విని మీ అభిప్రాయాలే పంపండి.

ఇది కొలంబియావారి ప్రైవేట్ రికార్డు జి. ఇ. 37544. రికార్డుతోబాటు పాటల కాగితాలు ఉచితంగా యిస్తారు. ★

## అవీ - ఇవీ - అన్నీ

### సెట్టుమీద "తిరుపతమ్మకథ"

తిరుపతమ్మ అత్త వెంకమ్మ, తోటి కోడలు చంద్రమ్మ యిద్దరూ ఏకమై తిరుపతమ్మపై దొంగతనం కడతారు. గొడవ చేస్తారు. గొడ్ల చావడి లోనికి వెళ్లగొడతారు. తిరుపతమ్మకు పెట్టే ఆహారంలో విషం ప్రయోగిస్తారు. తిరుపతమ్మ అన్నం తినబోతుంది. చావడిలో ఉన్న ఆవు కట్లు తెంచుకొని తిరుపతమ్మ కంచంలో కాలు వేస్తుంది. వెంకమ్మను, చంద్రమ్మను ఆవు వెంటాడి తరుముతుంది. ఇద్దరూ ఇంట్లోకి వెళ్లి తలుపులు మూసుకుంటారు. ఆవు తలుపుల్ని కూడా తోస్తుంది. వెనుకనుండి ఆవును తిరుపతమ్మ

—51 వ పేజీ చూడండి

## చెల్లెమ్మకు బుద్ధులు

ఆడుకో చెల్లెలా ఆడుకో
ఆడుకొని ఆడుకొని పాడుకో॥
ఆంధ్రసీమలో నీ వాడుకో

ఆంధ్ర గీతాలనే పాడుకో॥ ఆ॥
క్రిష్ణవేణీ గోదావరి
కదం త్రొక్కుతూ కదలుట
చక్కని పైరులు పంటలూ

చల్లగా పచ్చగా పెరుగుట
చూచి నీ వాడుకో చెల్లెలా ఆడుకో

అలనాటి బొబ్బిలి వీరుల
పలనాటి పౌరుల ధీరుల

మల్లమ రుద్రమ మగువల
మరుపురాని శౌర్య పటిమల
తలచి నీ వాడుకో చెల్లెలా ఆడుకో॥
శిధిల హంపీ శిల్పమ్ముల

మధుర క్షేత్రయ్య పదముల
త్యాగరాజేంద్రుని గీతమ్ముల
తిక్కనామాత్యుని పద్యముల
ఎరిగి నీ వాడుకో చెల్లెలా ఆడుకో॥

ఆనందకుమార్

వీరాజీ

## జరిగిన కథ

పద్మావతి తల్లి జయమ్మ అనుమతితో వాల్తేరు పోయి ఎమ్మేకి అప్లికేషన్ పెట్టి గుంటూరు వస్తూ బెజవాడలో భాస్కరం—నేస్తం పద్మావతి తన నేస్తం సురేఖన భాస్కరానికి పరిచయంచేస్తుంది. భాస్కరం పిన్ని జానకమ్మగారు కూతురు వసంత పెళ్ళిచేద్దామనీ, తర్వాత భాస్కరంపెళ్ళి చేద్దామని, ప్రయత్నాలు చేస్తోంది. సురేఖవాళ్ల దొడ్డమ్మగారిదీ బెజవాడే. చదువు వంక మీద భాస్కరంపెళ్ళికి విముఖత చూపుతూంటాడు. కానిజానకమ్మగారి ముచ్చటవేరు. ఆమెకు అధికారం, ప్రేమా — రెండూ ఎక్కువ. ధనమ్మ రాఘవేంద్రరావులు వసంతను ముకుందరావుకు చేసుకోడానికి చూశారు. భాస్కరం విముఖతను పసిగట్టిన వసంత భాస్కరాన్ని నిలదీస్తుంది. జానకమ్మగారి బలవంతాన పెళ్ళిచూపులకని వెళ్ళి అక్కడ సురేఖను చూసి హతాశుడైపోయాడు. ధనమ్మ భాస్కరాన్ని సురేఖకు చేసుకోవాలని తీర్మానించుకుంటుంది. జానకమ్మగారు భాస్కరం విముఖతకు ఆరాలుతియ్య జూస్తుంది ధనమ్మ పంతం పెరుగుతుంది. జయమ్మ, పద్మావతి గురించీ, వాల్తేరు చదువు గురించీ ఆందోళనగా గతంతల పోస్తూంటుంది. పద్మావతీ సురేఖా వాల్తేరు వస్తారు. మూర్తి భాస్కరం నేస్తం. ఇద్దరూ బీచ్‌లో పద్మావతి గురించి ప్రస్తావించుకుంటారు.

## 23

తల్లిని విశాఖపట్నం తెచ్చింది పద్మావతి.

"మొత్తానికి నన్ను మళ్లీ ఇంత దూరం ఈ ప్రాంతాలకు తెచ్చావు" అన్నది జయమ్మ కూతుర్ని ఉద్దేశించి. ఆమాట ఆమె అనడం అది రెండోసారి. సామర్లకోట స్టేషను రాగానే ఒకసారి అన్నది అవే మాటలను.

"ఎందుకమ్మా ! చూస్తూ ఉండు" అంది పద్మావతి.

"ఏమిటి ?" అంటూ తల్లి కుతూహలం ప్రకటించేసరికే కూతురికి సిగ్గు, భయం రెండు వచ్చి అవతలికి పోయింది. ఆ పిల్ల ఉద్దేశం, భాస్కరం తనూ పెళ్లి చేసుకోవడం .... అమ్మ సంతోషపడటం" యివన్నీ జరుగుతాయని.

అయితే పద్మావతి పసిపిల్ల గాదేమో మధుర భావాలంతలోనే మాయమై వాటి వెనకనే ఆందోళన రగిలింది. అసలు సమస్యలు చెలరేగాయి.

"అయ్యో ! అమ్మని వంచించి నేను ఈ వూరు ఈ చదువుకని తెచ్చానుకదా ! కొంపదీసి .... ఇది గట్టెక్కేనా ? :" అన్నది అంతరాత్మ.

"ఏం, ఫర్వాలేదే .... ఎలాగో గడిపేస్తే .... ఇట్టే అయిపోదువుగాని. 'మాస్టరీ' ఉద్యోగమే మంచిది." జయమ్మ కూతురు మనసు చదివినట్లు బుజ్జగించింది.

* * *

కాలేజీకి వెళ్లిందేగాని పద్మావతి కళ్లు ఒక్క వ్యక్తి కోసరమే వెతుకుతున్నాయి. అంతమంది వెలిగించిన దీపాల్లాంటి; యిస్త్రీ మడతలు ధరించిన యువకుల్లో ఒక్క భాస్కరం అనే యువకుడి కోసరం ఆమె ఒళ్లంతా కళ్లు చేసుకుని చూస్తోంది

సురేఖ అడిగింది :

"అదేనోయ్, మీ భాస్కరంగారి సైన్సు కాలేజీ ఎందుకే నామంచిది పోయివద్దామా ?" అని నవ్వుతూ.

"పోవోయ్ ! నీ వెటకారం నువ్వూను."

"అది సరేగాని, ఆ పెద్దమనిషి కొత్త వూరు కొత్త మాలోకం కదా? నిన్ను వోసారి చూసుకోవద్దే" సురేఖ అమాయకంగా అడిగినట్లు అడిగింది. ఐనా అందులో ఎక్కసక్కెం కూడా ఉంది. సురేఖకు భాస్కరంపట్ల అనుమానం ఉన్నది.

"పోదూ ! మధ్యని ఆయన కెందుకు ?" పద్మావతి స్నేహితురాల్ని చేత్తో నెట్టింది. "నేనేం చంటిపిల్లను కాముగా" అన్నది కాస్త అభిమానంతో.

"అదుగో" అంది ఒక్కసారి సురేఖ ఎవరినో చూసినట్లు.

"ఎక్కడ ?" అంటూ ఉలిక్కిపడ్డది పద్మావతి.

"పిచ్చి పద్మా !" అంటూ గడియారంకేసి చూపించి విరగబడి నవ్వింది సురేఖ.

"అమ్మో ! షేక్స్‌పియరు ! అమ్మో క్లాసు" అంది పద్మావతిగుండెమీ చెయ్యివేసుకుని.

ఇద్దరూ సంరంభంగా క్లాసుకి వెళ్లారు.

* * *

ఐతే క్లాసు జరుగుతూ ఉన్నంతసేపూ ఏమిటో వెలితి. ఎందుకో తెలీని భెంగ ఆ పిల్లకు కలిగాయి. ఒక్క ముక్క పాఠం తల కెక్కింది కాదు. భాస్కరాన్ని చూడాలి. భాస్కరంతో మాట్లాడాలి. అమ్మకి "ఆయనను" చూపించాలి. అదీ ఆలోచన. అదే ఆవేదన.

అయితే తన తపస్సు వూరికే పోలేదు. సాయంకాలం "ఔట్‌గేట్"లోనించి ఇంటికి వెళ్లుతూ ఉంటే భాస్కరం అగుపించాడు. "పరిగెత్తి దగ్గరకు వెళ్దనా" అనుకున్న పద్మావతికి కోపంతో, ఉడుకుమోతు తనంతో, సంభ్రమంతో వాళ్ళు మండిపోయింది. నడుస్తున్నదో, నిలుచున్నదో తెలీకండా ఐపోయింది.

భాస్కరం ఆ పిల్లను చూచి చరచరా దగ్గరికి వచ్చాడు. కాని, ఎందుకో తెలియదు. సూటిగా చూడలేకపోయాడు. 'సురేఖ చెప్పే ఉంటుంది. అందుకే అట్లా చూస్తోంది,' అనుకున్నాడు. భయపడ్డాడు.

"సురేఖగారు వచ్చిందా ?" అన్నాడు అదీ తొలి కుశలప్రశ్న.

"ఇదా మీ ప్రశ్న ?" రోడ్డు ఐపోయిందిగాని లేకపోతే ఏడ్చేసేదే పద్మావతి.

"లేదు .... లేదు .... నువ్వు నాకు ఉత్తరంలో ఎక్కడ దిగేదీ ఏమీ రాయలేదుగా."

మనిషి సాకులు వెతికినప్పుడు అన్నింటికన్నా మంచి సాకు నేరాన్ని ఎదుటివాడిమీద నెట్టేయడమనేదే .... గనుక భాస్కరం అదే చేశాడు.

రెండడుగులు వేసింది పద్మావతి. ఇద్దరూ నడక నిష్క్రమణ ద్వారంకేసే సాగించారు. ఎవరూ మాట్లాడలేదు. ఎంతోమంది కుతూహలంగా వీరికేసి చూసినా గమనించలేదు.

"నువ్వు ఎక్కడ ఉంటున్నావు ?"

"ఇక్కడే .... "

"అంటే .... సురేఖ వాళ్ల హాస్టలు రూములోనా ?"

"ఎక్కడో అక్కడ ఉండాలిగా .... లేపోతే మీ రూములో ఉండనిస్తారా ? ఏం ?"

"ఎందుకు ఉండనివ్వరు ?" భాస్కరంలో సహజ చమత్కారధోరణి ఉన్నదేమో అది బయటపడుతూనే ఉంటుంది.

"నా కర్మ .... ఎందుకేమిటి ? .... సరే నే వస్తాలెండి" చినవాల్తేరుకేసి తిరిగింది.

"ఇటెక్కడికి ?"

"సముద్రంలోకి" నవ్వింది. ఆ నవ్వులో చిలిపి

తనం లేదు. ఆనందం కూడా లేదు. ఇద్దరి మధ్య ఏదో ప్రచ్ఛన్న వైరం ఉన్నట్లుంది. భాస్కరానికి "రెండు రెళ్లు నాలుగు అన్నట్లు" గా సురేఖ ఏదో అనిఉంటుంది. 'లేకపోతే ఈ ముభావం ఏమిటి' అనిపించింది.

"ఉహూఁ .... సరే పద, నేనూ వస్తా" నన్నాడు. "ఆ సముద్రం మనిద్దరిదీను" అన్నాడు.

మలుపు తిరిగి ... "అదో మా ఇల్లు ... మా అమ్మని చూస్తారా ! మరి ?" అడిగింది పద్మ.

చకితుడయ్యాడు భాస్కరం.

"ఐ. సీ. ! ఇల్లు దొరకడం, మీ అమ్మగారిని తీసుకురావడం అన్నీ అయ్యాయన్నమాట" అడుగులు తడబడ్డాడు. నుదుటి చెమట తుడుచుకున్నాడు.

"మరి నాకు దిక్కెవ్వరు?"

ఆమె నవ్వడానికి ప్రయత్నం చేసింది.

"ఛా ! అదికాదు నా ఉద్దేశం .... సరే! రేపు వస్తాను ...., " భాస్కరం నిలబడిపోయాడు .... పద్మావతిని ముందుకు సాగిపొమ్మన్నట్లు.

అభిజాత్యమున్న ఆడపిల్ల నొచ్చుకుందికి ఎంత సేపు కావాలి? పద్మావతి తాచుపాములా వెళ్లిపోయింది. అతని మాట వినడానికేనా ఆగలేదు.

భాస్కరం గట్టిగా అరుద్దా మనుకున్నాడు "పద్మా" "పద్మా" అని .... పెదాలు విడలేదు. గిర్రున పరుగెడదా మనుకున్నాడు కాళ్లు కదల్లేదు. యాంత్రికంగా వెనుదిరిగి వెళ్లిపోయాడు. అలాగే వేరుగా బస్సెక్కి 'రూమ్' కి వెళ్లిపోయాడు.

'గది'కి వెళ్లి పిన్నికి తన ప్రేమగాథ యావత్తు పూసగుచ్చినట్లు రాయాలనుకున్నాడు కాని శ్రీకారం దగ్గరే పది పదిహేను కాయితాలు చింపేసి ఆ కార్యం విరమించుకున్నాడు.

ఇక లాభంలేదు. సురేఖను కల్సుకుని తాను ప్రస్తుతం ఇరుక్కున్న చిక్కు పరిస్థితులను విడమర్చి చెప్పి ఆమె సహాయం కోరాలనుకున్నాడు.

మర్నాడు క్లాసులకు వెళ్లాడే గాని తను సురేఖను ఎలా కలుసుకోడం ఎలాగ ? ఈ విషయమంతా ఆమెకు చెప్పడం అనే ఆలోచనలే అతని బుర్ర నిండా ఆందోళనలు రేపేయి.

సురేఖ ఏమంటుంది ?

"ఒకవేళ ఇదంతా "దగాకోరు" వ్యవహారం.... నేను నీతో ఏకీభవించను" అని కోపంగా ధనమ్మ వద్దకు పోయి ఈ వైనమంతా చెబుతుందేమో ..?

"అహఁ ! ఆ పిల్ల సంస్కారం మంచిది" అనుకున్నాడు తనని తానే ఓదార్చుకుంటున్నట్లు భాస్కరం.

కాని ఈ విషయంలో ఆమె తన కోర్కెను మన్నించడానికి, సురేఖలోని సంస్కారానికి సంబంధమేమిటి ? అనే ప్రశ్న ఎదురవడంతో ఈ ఆలోచనలన్నీ నీరుగారి పోయాయి.

సురేఖకూ అహంకార ముంటుంది. పైగా ఆమెలో దర్పమున్నదన్న విషయం తొలిసారి ఆమెను చూసినప్పుడే భాస్కరం అనుకున్నమాట.

"హే! భగవాన్!"

## 24

"పోస్ట్!"

ఒక ఉత్తరం అందించాడు పోస్టుమాన్.

—42 వ పేజీ చూడండి





# వంటగది వీరుడు

[కింగ్ ఆర్థర్ అనే రాజు నిజంగా ఉన్నాడో లేడో ఎవరికి తెలియదు. కాని ఈ రాజు 'రౌండ్ టేబుల్ నైట్'ల సాహస కృత్యాలు 'షివల్రీ' సాహిత్యంలో లోకప్రసిద్ధి పొందాయి. ఈ క్రింది కథ కింగ్ ఆర్థర్ 'నైట్'లకు సంబంధించిన వాటిలో ఒకటి. 'నైట్' (Knight) అంటే కొన్ని నియమాలకు - ఆపదలో ఉన్న అమ్మాయిని రక్షించడం వీటిలో ముఖ్యమయిన దేమో! - బద్ధుడయిన 'వీరుడు' అనవచ్చు.

కింగ్ ఆర్థర్ ఇంకా 'బతికే' ఉన్నాడని కథలు చెప్పుకుంటారు. వేల్స్ (Wales) లో ఎక్కడో ఒక గుహలో నిద్రపోతున్నాడుట. భవిష్యత్తులో ఎప్పుడో నిద్రమేల్కొని వచ్చి బ్రిటిష్ ప్రజలను ఆపదలోనుంచి రక్షిస్తాడుట...]

కింగ్ ఆర్థర్ రాజధానిపేరు కామెలాట్. ఆయన సభామందిరంలో ఒక పెద్ద, గుండ్రని బల్ల ఉండేది. పెద్ద పెద్ద వీరులంతా (నైట్స్ ఆఫ్ ది రౌండ్ టేబుల్) ప్రతి పెంటకోస్ట్ పండగనాడూ ఆర్థర్‌తో కలిసి ఈ బల్లచుట్టూ కూర్చుని విందు చేసేవారు. అయితే ఎవరయినా ఆపదలో ఉన్నవారు వచ్చి సహాయం కోరేవరకూ, ఒక నైట్ సహాయం చెయ్యటానికి వప్పుకునేవరకూ, భోజనానికి కూర్చునేవారు కాదు. ఆ పెంటకోస్ట్ రోజున కూడా విందు ప్రారంభం కాకపోవటానికి ఇదే కారణం. అందరూ శరణార్థులకోసం ఎదురు చూస్తున్నారు.

ఇలా వుండగా, సర్ గవెయిన్, "ఆర్థర్ ప్రభువుగారూ ఇక విందుకి కూర్చోవచ్చు!" అన్నాడు. (సర్ గవెయిన్ ఒక పెద్ద నైట్) "ఎవరో ఒక అబ్బాయి ఇద్దరు చేయూతతో ఇటు వస్తున్నాడు. ఏదో విశేషం జరగకపోదు!"

"ఎవరయి ఉంటా డంటారు?" అని అడిగాడు ఆర్థర్ గ్వినివియర్ రాణి పక్కన కూర్చుంటూ.

"ఏమోకాని, చాలా మంచివాడు లాగ కనిపిస్తున్నాడు" అన్నాడు గవెయిన్.

ఇంతలో ఆ అబ్బాయి వీరందరూ కూర్చున్న చోటికి రానేవచ్చాడు. ఆర్థర్‌ని చూడటంతోటే ఇలా అరిచాడు:

"కింగ్ ఆర్థర్, నిన్ను భగవంతుడు రక్షించుగాక! నాకు మూడు కోరికలున్నాయి. ఒకటి ఇప్పుడే అడుగుతాను. తక్కినవి రెండూ ఒక సంవత్సరం తర్వాత అడుగుతాను. దయచేసి వీటిని తీర్చు!"

"నీ ఇష్టం వచ్చినది కోరుకో!" అన్నాడు ఆర్థర్ అతనికి ఈ యువకుడి మీద మంచి అభిప్రాయమే కలిగింది.

"మీ కొలువులోనే సంవత్సరం పాటు ఉండాలని ఉంది. నా భోజనం భారమంతా మీదే."

"అంత కన్నా మంచికోరిక కోరుకోలేవా?" అన్నాడు కింగ్ ఆర్థర్.

"అంతేలెండి" అని ఆ అబ్బాయి సమాధానం ఇచ్చాడు.

"నీ యిష్టం. నా దగ్గిరకి వచ్చిన వాళ్ళకి భోజనం లోటుండదు. కాని నీ పేరేమిటి?"

"తర్వాత చెబుతాను, మీకు అభ్యంతరం లేకపోతే!"

"సరే," అని అంగీకరించాడు ఆర్థర్. "అయినా నువ్వెవరో తెల్సుకోవాలని ఉంది. చూడటానికేమో బాగానే ఉన్నావు!" ఆ తర్వాత అతన్ని సర్ కే (Kay) కి అప్పగించాడు; బాగా ఆదరించమని చెప్పాడు.

"వీడెవడో వట్టి నిష్ప్రయోజకుడిలాగ ఉన్నాడు. పోనీ ఒక నైట్ కొడుకయినా అయితే గుర్రమో, కవచమో కావాలని అడిగేవాడు కదా! ఎవడో రైతు అయివుంటాడు. సరే, ఎవడయితేనేం మేపుతాను — పందిలాగ తయారుచేస్తాను. పేరు లేదంటున్నారుగా! బోమెయిన్స్ — (పెద్ద చేతులు అని తర్జుమా చెయ్యవచ్చు) అని పిలుస్తాను" అన్నాడు సర్ కే. "వీడిని వంటగదిలో పడేస్తాను."

ఒక ఏడాదిపాటు బోమెయిన్స్ వంటింట్లో పనిచేశాడు. సర్ కే అతన్ని ఎప్పుడూ వేళాకోళం చేసేవాడు, తిట్టేవాడు, హింసపెట్టేవాడు.

బోమెయిన్స్ మాత్రం అన్నీ ఓర్చుకుని చెప్పిన పనులన్నీ చేసే

వాడు. దీనితో సర్ కే ఇంకా రెచ్చిపోయేవాడు...

సంవత్సరం పూర్తి అయింది. రౌండ్ టేబుల్ సమావేశానికి అందరూ సిద్ధం అయ్యారు. కింగ్ ఆర్థర్ మాత్రం విందు ప్రారంభానికి కావలసిన సంఘటన ఒకటి ఎప్పుడు జరుగుతుందా అని ఎదురు చూస్తున్నాడు. త్వరలో అంతపనీ జరిగింది. ఒక అమ్మాయి వారి సభామందిరం ప్రవేశించి రాజుగారి ముందు మోకరిల్లింది.

"మా అక్కయ్య 'లేడీ లియోనెస్'ని 'రెడ్ నైట్' (ఎర్ర వీరుడు!) అనే దుష్టుడు బందీగా ఉంచేశాడు. రక్షించండి!" అని కోరింది

బోమెయిన్స్ చప్పున ముందుకి వచ్చి, "ప్రభువుగారూ పన్నెండు నెలలూ మీ వంటగదిలో ఉన్నా నా? మీరింకా రెండు కోరికలు చెల్లించాలి మొదటిది: ఈ అమ్మాయి కష్టాలు తొలగించే అవకాశం నాకు ఇవ్వాలి రెండు: సర్ లాంసెలాట్ (ఒక పెద్ద నైట్) నాతోనే కొంత దూరం వచ్చి, నేను పనికొస్తానని నిర్ధారణ చేసుకొన్న తర్వాత ఆయనే స్వహస్తాలతో నన్ను ఒక 'నైట్' చెయ్యాలి" (సర్ బిరుదం తగిలించాలన్నమాట), అన్నాడు.

"అలాగే నువ్వు కోరినట్లే..." అని కింగ్ ఆర్థర్ మొదలుపెట్టాడు కాని ఆ అమ్మాయి-ఆమెపేరు 'లేడీ లిన్నెట్'- కోపంగా అతని మాటకి అడ్డు వచ్చింది.

"ఏమిటిది కింగ్ ఆర్థర్ ! వంటవాడిని_నా వెంట పంపిస్తావా ఇంత మంది పెద్దపెద్ద నైట్‌లు ఉండగా?" అని అడిగింది.

కోపం పట్టలేక తన తెల్లగుర్రం ఎక్కి అక్కడినుంచి చకచక వెళ్ళిపోయింది. బోమెయిన్స్ ఒక పెద్ద కత్తి తీసుకుని, బయట కాచుకుని ఉన్న పెద్దగుర్రం ఒకటి ఎక్కి ఆమె వెంట వెళ్లాడు.లాంసెలాట్ అతన్ని అనుసరించాడు (ఒకమరుగుజ్జుగూడా వారందరినీ అనుసరించాడు)

సర్ కేకి కోపం వచ్చింది. "మా వంటవాడిని తన్ని వెనక్కి తీసుకొస్తాను!" అన్నాడు.

"ఎందుకు మీకింత శ్రమ ఇక్కడే ఆగిపోండి!" అన్నాడు సర్ గవెయిన్. సర్ కే వినిపించుకోకుండా బోమెయిన్స్‌ని చేరుకున్నాడు. లేడీ లిన్నెట్ కూడా కొంచెం ముందుగా వెడుతోంది.

"బోమెయిన్స్! పెద్దలంటే గౌరవం చూపిచ్చక్కర్లేదా? నే నెవరినో తెలుసా?" అని అరిచాడు.

"ఎందుకు తెలీదు సర్ కే! మీకు మర్యాదంటేనే ఏమిటో తెలీదు. జాగ్రత్తగా ఉండండి!" అని సమాధానం ఇచ్చాడు బోమెయిన్స్.

సర్ కేకి కోపంతో వళ్లు తెలియలేదు. ఈటె ఎక్కుపెట్టి బోమెయిన్స్ మీద పడ్డాడు. బోమెయిన్స్ అతన్ని దగ్గరగా రానిచ్చి, అమాంతం పక్కకు తప్పుకుని తనకత్తితో ఒక్కదెబ్బ వేశాడు. సర్ కే కిందపడిపోయాడు.

## పాపాయి పాట

ఉన్నారమ్మ నాకు
మామయ్యలు ఇద్దరు
ఆ యింటిపైన ఒకరు
ఈ యింటిలోన ఒకరు.

ఇంటిపైని మామయ్య
పాలమీగడలాగున్నాడు
ఇంటిలోని మామయ్య
పచ్చి పిడకలాగున్నాడు.

చుక్కలతో చెలిమీ
ఇంటిపైని మామయ్యకు;—
కుక్కలతో చెలిమి
ఇంటిలోని మామయ్యకు.

ఇంటిపైని మామయ్య
కురిపించుతాడు వెన్నలా
ఇంటిలోని మామయ్య
తిని, తిరుగుతాడు దుక్కలా.

ఆ యింటిపైని మామయ్య
పేరు చందమామ
ఈ యింటిలోని మామయ్య
పేరు నా మేనమామ.

ఎం. వి. రంగయ్య

బోమెయిన్స్ అతని డాలు, ఈటె తీసుకుని అతన్ని అక్కడే వదిలి వెళ్ళిపోయాడు. వెనకనే వస్తున్న లాంసెలాట్ మాత్రం దయతలచి సర్ కేని అతని గుర్రం మీద పడేసి ఇంటికి తోలాడు.

బోమెయిన్స్ వేగంగా లేడీ లిన్నెట్ సమీపం చేరుకున్నాడు.

"ఛీ, ఛీ!" అని అరిచింది ఆవిడ. "ఒకటే వంటగది కంపు! ఆ నైట్‌ని దొంగదెబ్బ తీసి పడగొట్టావు, మళ్ళీ వంటింటికే పో!"

"అమ్మాయిగారూ! మీ ఇష్టం వచ్చినట్లు అనండి కాని నేను మాత్రం వెనక్కి తిరగను. కింగ్ ఆర్థర్‌కి మాట ఇచ్చాను మీ సహోదరిని రక్షిస్తానని" అని జవాబు చెప్పాడు, ప్రశాంతంగా బోమెయిన్స్.

"నువ్వా! రక్షిస్తావా!" అంటూ వెక్కిరించింది లేడీ లిన్నెట్; కాని బోమెయిన్స్ నిదానంగా సమాధానాలు ఇస్తూ వచ్చాడు.

కొంతసేపు తర్వాత, ఒక తోపు దగ్గరగా ఉన్న ఒక పెద్ద చెట్టు కనిపించింది. ఆ చెట్టుకి ఒక నల్లని ధ్వజం, నల్లని డాలు తగిలించి ఉన్నాయి. పక్కనే నల్లని గుర్రం మీద, నల్లని కవచం వేసుకుని కూర్చున్న నైట్ ఒకడు కనిపించాడు. విచిత్రం ఏమిటంటే చెట్లన్నీ కూడా నల్లగా ఉన్నాయి చూడటానికి!

"పారిపో!" అన్నది బోమెయిన్స్‌తో లేడీ లిన్నెట్. "ఇతనే బ్లాక్ నైట్ అంటే!"

"మీ సలహాకి కృతజ్ఞుడిని," అన్నాడు బోమెయిన్స్. కాని, వెనక్కి మాత్రం తగ్గలేదు.

"లేడీ లిన్నెట్, మీ రక్షకుడు వాడేనా? కింగ్ ఆర్థర్ సభనుంచా తీసుకువచ్చారు?" అని కేక వేశాడు నల్ల నైట్.

"అంత ప్రమాదం లేదు!" అన్నది లిన్నెట్. "వీడెవరో వంటవాడు.

# వంటగది వీరుడు

వద్దంటే వెంటవస్తున్నాడు. నైట్ గారూ, వీలయితే నన్ను వీడి బారి నుంచి తప్పించండి!"

"అలాగా," అన్నాడు బ్లాక్ నైట్. "గుర్రంమీదనుంచి పడగొట్టి పంపుతాను. గుర్రం మాత్రం నాది!"

బోమెయిన్స్ యుద్ధానికి సిద్ధం అయ్యాడు. ఇద్దరూ కలియబడ్డారు. చివరికి నల్ల నైట్‌కే పెద్ద గాయం తగిలి చనిపోయాడు.

అప్పటికీ లిన్నెట్ బోమెయిన్స్‌ని మెచ్చుకోలేదు. 'దొంగతనంగా గెలిచా'వంటూ ముందుకి సాగిపోయింది. బోమెయిన్స్ నల్ల కవచం మాత్రం తొడుక్కుని, సర్ కే డాలు, ఈటె పుచ్చుకుని ఆమె వెంటనే పోబోయాడు. సర్ లాంసెలాట్ దూరం నుంచి ఇదంతా గమనిస్తూనే ఉన్నాడు. బోమెయిన్స్‌ని సమీపించి ఇలా అన్నాడు: "నిన్ను నైట్‌గా చెయ్యటానికి సిద్ధంగా ఉన్నాను. కాని నీ పేరేమిటో చెప్పాలి - నేనుమాత్రం ఇతరులకి చెప్పను."

"అయ్యా!" అన్నాడు బోమెయిన్స్ మోకరిల్లి, "నా పేగు గారెత్. నన్ను 'గారెత్ ఆఫ్ ఆర్క్నీ' అంటారు. లాట్ రాజుగారి ఆఖరి కొడుకుని. మా అమ్మ మార్గవిస్ రాణి కింగ్ ఆర్థర్‌కి తోబుట్టువు. సర్ గవెయిన్, గాహెరిస్, అగ్రవెయిన్‌లు మా అన్నలు, కాని పదేళ్లుగా నన్ను చూడలేదు కాబట్టి నన్ను గుర్తుపట్టలేదు."


"చాలా సంతోషం!" అన్నాడు లాంసెలాట్. "ఇదుగో నైట్‌ని చేస్తున్నాను. నువ్వు తిరిగి వచ్చేసరికి రౌండ్ టేబిల్ వద్ద కుర్చీ ఒకటి వేయిస్తాను. అందరిలోనూ మంచి వాడివీ శూరుడివీ కూడాను!"

అని లాంసెలాట్ కామెలాట్‌కి తిరిగి వెళ్ళిపోయాడు. బోమెయిన్స్- ఇంక అతన్ని సర్ గారెత్ అని కూడా అనవచ్చు- నల్ల గుర్రం ఎక్కి లిన్నెట్ వెంట స్వారీ చేసుకుంటూ ముందుకి సాగిపోయాడు.

ఇతన్ని చూడగానే ఆమెకి మరీ కోపం వచ్చింది.

"వెనక్కిపో, వంటవాడా!" అని అరిచింది. "నీ వంటగది కంపు భరించ

45 వ పేజీ చూడండి











# దశావతారమాల

### 1 మత్స్యావతారం

మత్స్యరూపమున మరి యంబుధిలో
జొచ్చి యున్న సోమకు ద్రుంచియు
విభ్రంచికి వేదములజానకు
ఇచ్చితివో మత్స్యావతారా !

### 2 కూర్మావతారం

అమరులు నీను ప్రస్తుతి చేయగ
వేలగి సురులు జలధి మథించగ
కలిమి చలిమి యుండిటో తానట
కులగిరిధర కూర్మావతారా !

### 3 వరాహావతారం

క్ష్మితయుంగ ధరణిని పిడికిటకొని
యుదరగ వరమున భువుగ జొచ్చిత



వరాహావతారం.

హిరణ్యాక్షు నరిమార్చితివో
శరణుగుణా వరాహ రూపా !

### 4 నరసింహావతారం

ఝుంకారి ప్రముఖా మరకా
శరణంబులు రక్షింపంగా
స్తంభంబున వెడలియు దానవ
డింభకు గాచితివో నరసింహ !

### 5 వామనావతారం

మానితముగ ముల్లోకంబులు
జానొప్పగ రక్షింపంగా
మానుగ మూడడుగులు బలిచే
దానము గొన్న వామనరూపా !

# దశావతారమాల









### 6 పరశురామావతారం

తిరిగి తిరిగి ధరణీ పతులను
పరశువుచే దునిమాడితివో
వీరవీర పరాక్రమమున ధర
జరగితివే భార్గవ రామా !

### 7 రామావతారం

దశరథ తనయుడవై సురలకు
వశముగాని దశకంఠు ద్రుంచియు
విశదముగా నయోధ్యకు సీతతో
వేంచేసిన ఓ రఘు రామా !

### 8 బలరామావతారం

యాదవ వంశాబ్ధి సుధాకరు
డాదిదేవు డనుజుని కనుగొని



బుద్ధావతారం.

మోదమలర ఖలులను దునిమియు
మేదిని పాలించిన బలరామా !

### 9 బుద్ధావతారం

అంగనలను సిగ్గ పరించెడి
అంగజ పర రూపమునన్ బల్
రంగుగ పురకాంతల వ్రతముల
భంగ పరచు బౌద్ధావతారా !

### 10 కల్క్యావతారం

పోటరి కలి బాధల మాపగ
పేటుగ కరవాలము బూనియు
ఘోటకము నెక్కి తురుష్కుల
గీటడచిన కల్క్యవతారా !

అభినయం : కుమారి సి. జయశ్రీ. వర్మ
వేషం : శ్రీ కృష్ణప్రియ. పద్ధతి : కూచిపూడి.
ఫోటోలు : వి. వి. కె. రంగారావు ★



# కొలంబా

## రచన: ప్రాస్పర్ మెరిమె

**జరిగిన కథ**

కర్నల్ థామస్ నెవిల్, తన కుమార్తె లిడియాతో ఇటలీ యాత్రానంతరం ఫ్రాన్స్ వస్తాడు. లిడియా సాహసం గల యువతి. చిత్రలేఖనం తెలుసు. 'కార్సికా' ఫ్రాన్సు ఇటలీల దరిని గల ద్వీపం అక్కడికి వెళ్లడం కష్టనష్టాలతో కూడిన పని ఐనా లిడియా, నెవిల్ లు నావ కాప్టెన్ మాతెతో ప్రయాణం అవుతారు. కార్సికాకు బయలుదేరారు వారితో లెఫ్టినెంట్ "అర్సొద్దెల్లా రెబ్బియా" అనే కార్సికను కూడా వచ్చాడు. కర్నల్ కి రానురాను యీ రెబ్బియాతో పరిచయం పెరుగుతుంది. మూడు రోజుల ప్రయాణం తర్వాత వారి నౌక అజాచ్చియో గల్ఫ్ సమీపించింది. వారు కార్సికా చేరారు. పాస్‌పోర్టు ఆఫీసరు మాటలవల్ల, ఆర్సో తండ్రి హత్యకు లోనయ్యాడని మిస్ లిడియా గ్రహిస్తుంది. ఇంతలో ఆర్సో చెల్లెలు కొలంబా అతన్ని వెతుక్కుంటూ అజాచ్చియోకి వస్తుంది. కర్నల్ గారి సత్రంలోనే దిగుతుంది. రచయిత, ఆర్సో తండ్రి హత్యకి సంబంధించిన వివరాలు ఇస్తాడు. బారిచినీ అనేవంశంతో దెల్లా రెబ్బియా వంశానికి వైరం ఉంటుంది.

తన చెల్లెలి రాకవల్ల ఆర్సోలో దాగి ఉన్న పితృస్మృతులు బయటికి పొంగి ఉండవచ్చు; లేదా, నాగరికంగా ఉండే తన కొత్త స్నేహితుల ముందు కొలంబా కొంచెం మోటుగా కనిపిస్తున్నదా అనే భావమూ కలిగి ఉండవచ్చు; మొత్తానికి అజాచ్చియో వదిలి పియత్రనెరాకి వెళ్లాలన్నాడు. అక్కడికివచ్చి తన ఆతిథ్యం స్వీకరించడమే కాక తనతో వేటకి రావాలని కర్నల్ గారిని కోరి సరేననిపిచ్చుకున్నాడు.

బయలుదేరే ముందురోజు రాత్రి ఆర్సో పడవ షికారుకి వెడదామన్నాడు. కొలంబా వస్తువులేవో కొనుక్కోవలసివచ్చి రాలేదు. కర్నల్ గారు సముద్రం మీద ఎగిరే పక్షులు కాల్చవచ్చునని సంతోషించారు. అక్కడి ప్రజలు మాత్రం వేట అంటే ఈయన ఉద్దేశ్యం ఇంతేనా అని ఆశ్చర్యపడ్డారు. నౌకాయానం ముగిసిన తర్వాత మిస్ లిడియా, ఆర్సోలు ఒక గ్రీక్ చర్చి వైపు నడిచివెళ్లారు. ఇక్కడినుంచి అజాచ్చియో ఖాతం దృశ్యం చక్కగా ఉంటుంది. కర్నల్ గారు నేలమీద పిట్టల వేట కొనసాగించారు.

"మిస్ లిడియా..." అన్నాడు ఆర్సో కొంతసేపు ఎవరూ మాట్లాడకుండా ఉండిపోయేసరికి. "మా చెల్లెలంటే మీ అభిప్రాయం ఏమిటో మొహమాటం లేకుండా చెప్పాలి!"

"ఆ అమ్మాయిని కలిసినందుకు చాలా సంతోషంగా ఉంది," అని సమాధానం యిచ్చింది మిస్ నెవిల్. "ఆమె నిజమయిన కార్సికా మనిషి! మీరు మాత్రం నాగరికత అలవరుచుకున్న వింత వ్యక్తులు!"

"అవును, నాగరికత మరీ ఎక్కువయిపోయింది! నిజమే ... నాకు తెలీకుండానే ఈ ద్వీపం మీద కాలు పెట్టినప్పటినుంచీ నాలో మార్పు కలిగింది. ఎన్నో ఆలోచనలు నన్ను కలత పెడుతున్నాయి.........మీకు దూరం అయిపోయే ముందుగానే కొంతసేపు మాట్లాడాలనిపించింది.."

"అధైర్యపడకండి మీ చెల్లెలిని చూసి మీరు నేర్చుకోవాలి"

"పొరబడుతున్నారు. ఆమె నిలకడగా ఉంటోందనుకుంటున్నారా? ఆమె నాతో ఏమీ చెప్పకపోయినా, ఆమె ఉద్దేశం అర్థం కాకపోలేదు."

"అంటే?"

"అంటేనా !...... మీ నాన్నగారిచ్చిన తుపాకి పిట్టలమీదనే కాక మనుష్యుల మీద కూడా ఉపయోగించవచ్చుననుకుంటున్నా......"

"ఎంతమాట!...ఎలా కలిగింది మీకీ ఊహ? అసలు ఆమె ఏమీ

చెప్పలేదంటున్నారు కదా! మీరా కనవసరంగా భయపడుతున్నారు."

"పగసాధించాలనే ఉద్దేశం ఆమెలో కనక లేక పోయినట్లయితే మా నాన్నగారిని గురించి నాతో మాట్లాడి ఉండేది. అసలు ఏమీ చెప్పనే లేదు! **ఎవరయితే హంతకులని ఆమె ఊహిస్తోందో — నాకు మాత్రం తెలీదా! — వారిని గురించి మాత్రం మాట్లాడింది, నవ్వింది,** ఆ విషయాలన్నీ ఇప్పుడెందుకు.. .......నామీద తన కెంత హక్కు ఉందో మా చెల్లెలికి తెలుసు. నే నెక్కడ తప్పించుకు పోతానో అని సందేహిస్తోంది అగాధాన్ని సమీపించాలే కాని, వెంటనే నన్నందులోకి తోసేస్తుంది" ఆర్నో మిస్ నెవిల్‌కి తన తండ్రి మరణానికి సంబంధించిన వివరాలు కొన్ని చెప్పాడు. అగోస్తినీయే హంతకుడని తను ఎందుకు నమ్మవలసి వచ్చిందో చెప్పాడు. "కాని కొలంబా మాత్రం నమ్మదు. ఆమె రాసిన ఉత్తరాలలో ఆఖరి దాంట్లో స్పష్టంగా తెలిసిపోతోంది. బారిచినీ మరణం కోరుతుంది. అంతేకాదు.....మరి వరితోనూ అనకండి......ఇప్పుడు మా కుటుంబ బాధ్యత అంతా నా మీదనే ఉందని, ప్రతీకారం సాధించే బాధ్యత కూడా నాదే నంటుందేమో! ఆమె అటువంటి వాతావరణంలో పెరిగింది మరి....'

"నిజంగా, మీ చెల్లెలి మీద చాలా నింద మోపేస్తున్నారు" అన్నది మిస్ నెవిల్.

"కాదు! మీరే అన్నారుగా, ఆమె నిజమయిన కార్సికా మనిషి అని. ఇక్కడి వారంతా అలాగే ప్రవర్తిస్తారు. అసలు ఇవాళ అంతా విచారంగా ఎందుకున్నానో తెలుసా?"

"తెలీదు, కాని కొంత కాలంగా మాత్రం ఏదో కలత చెందినట్లు కనిపిస్తున్నారు.......మనం కలిసిన మొదటి రోజులలోనే ఇంకా సంతోషంగా కనిపించారు."

"ఇవాళ చాలా సంతోషంగా, ఉల్లాసంగా ఉండి ఉండాలిసింది. మా చెల్లెలిపట్ల మీరు చూపిన ఆదరం గమనించాను!..... ..ఇందాక నేనూ కర్నల్ గారూ పడవలో తుపాకులు పేలుస్తున్నప్పుడు ఒక నావికు డేమన్నాడో తెలుసా? 'ఈ పక్షుల్ని బాగానే కాలుస్తావు ఆర్స్ ఆంటన్, కాని, ఆర్లాందుచ్చియో నీ కంటే పెద్ద వేటగాడు' అన్నాడు."

"ఇవేమంత భయంకరమయిన మాటలు? మీరు పెద్ద వేట గాడినని నిరూపిద్దా మనుకుంటున్నారా?"

"అదికాదు వాడు, ఆర్లాండుచ్చియోని చంపేటంత ధైర్యం లేదని ఎత్తి పొడవ లేదంటారా?"


"దెల్లారెబ్బియా గారూ, మీ వాలకం చూస్తే నాకు భయం వేస్తోంది. ఇక్కడి గాలి మీకు సోకినట్లుంది—కొద్దిగా మతి చలించిందా అని భయపడుతున్నాను! కాని, ఇంకా ఎంతకాలం ఇక్కడుంటాము లెండి!"

"పియత్రనెరా చూడకుండావా? మా చెల్లెలికి మాట ఇచ్చారు కూడా!"

## వివిధ ప్రాంతాల వింతలు 19

# ఈక్వెడార్ ద్వీపం

పెరగటం విరగటానికేట! అన్నంవాలక ఏదన్నా విరక్కుండా పెరిగితే ఆ పెరుగుదల ప్రకృతికి ఇష్టం ఉండదో ఏమో! ఏవేవో అవాంతరాలు కల్గిస్తూనే ఉంటుంది. ఈ మాటే ఈక్వెడార్ ద్వీపం విషయంలో కూడా వర్తిస్తుంది. ఈ దేశంలో పట్నాలు కాస్త పెరగ్గానే భూకంపాలు రావటం, నాశనం కావటం పట్నాలు మళ్లీ పెరుగుతుండటం పరిపాటైపోయింది.



'ఈక్వెడార్‌లో శాన్‌ఫ్రాన్సిస్కో చర్చి'

అమెరికాకు దగ్గర్లోనే ఉన్నా అమెరికా వేపు మొగ్గినంతమంది విలాస యాత్రికులు ఈక్వెడార్ వేపు కన్పడరు. కారణమేమిటో! ప్రపంచంలో ఎక్కువగా ప్రకృతి రామణీయకత ఉన్న దేశాల్లో ఇదొకటి మరి!

ఈక్వెడార్ ఉత్తరాన కొలంబియావరకు, తూర్పు దక్షిణ దిశల్లో పెరూ వరకు, పడమటన పసిఫిక్ సముద్రం వరకు విస్తరించి ఉంది. ఆన్డీ పర్వతశ్రేణులు కొలంబియా సరిహద్దు నుంచి, దక్షిణాన పెరూ వరకు ఉన్నాయి.

ఈ పర్వతశ్రేణుల మధ్య భాగం మధ్య సుమారు 25 నుంచి 40 మైళ్ల మైదానం ఉంది. ఈ రెండు పర్వతశ్రేణులను కలుపుతూ నిచ్చెన మెట్లలాగా ఎనిమిది పర్వతాలూ, పసిఫిక్‌లోకో, అమెజాన్‌లోకో పోయే నదులూ ఉంటాయి. ఈ పర్వతాల మధ్య అణగిపోయినవి. అడపా దడపా పగిలే అగ్నిపర్వతాలు కూడా ఉన్నాయి.

ఈ దేశం వింతైందే కాదు. వినోదం కలిగించేది కూడా. భూమధ్యరేఖ దగ్గర వాతావరణాన్ని చవిచూడగలం.

ఈ దేశంలోని ప్రధాన వాణిజ్య కేంద్రం, చక్కని రేవుపట్నం గియాక్విల్‌ని చూస్తే చాలు ఈక్వెడార్ సౌందర్యమంతా చక్కగా వూహించుకోవచ్చు. ఎన్నో వినోదశాలలు, క్లబ్బులూ అవీ ఇవీ ఉన్నా ఈ నగరం చూసేందుకు ఎంతోసేపు పట్టదు.

అసలానందమంతా క్విటో నగరానికి రైలు ప్రయాణం చేయటంలోనే ఉంది. రైలుమార్గం చక్కని డెల్టా ప్రాంతం దాటి 11,000 అడుగుల ఎత్తు వరకు వెళ్లి అక్కడనుంచి 9,375 అడుగుల క్రిందికి దిగి క్విటో మైదానాల్లోకి జొరబడుతుంది. ఇక్కడ అతివేగంగా పోయే రైలు బస్‌లో ప్రయాణం చాలా సరదాగా ఉంటుంది.

ఈ దేశంలోని అంబోటో నగరం ఉద్యాన నగరం అనవచ్చు. కారణ మేమంటే ఇక్కడ ప్రతి ఇల్లు కూడా పూలతోటలతో, పళ్ల తోటలతో అందంగా ఉంటుంది.

అమాటో అనే నది ప్రవహించే పొడుగునా ఒడ్డుమీద అందమైన చిన్న చిన్న పట్నాలున్నాయి. అంబాటో నగరానికి ఓ 15 ఏళ్ల కిందట భూకంపం వచ్చినా త్వరలోనే నగరం కోలుకుంది. ఈ నగరంలో జరిగే సంత నిజంగా చూడ ముచ్చటగా ఉంటుంది.

రాజధానిగా చెప్పదగ్గ క్విటో నిరంతర వసంత నగరంగా ఉంటుంది. బజార్లన్నీ ఎగుడు దిగుడుగా ఉంటాయి. వీధులనిండా ఎక్కువగా చర్చిలు, కన్పిస్తాయి. ఇక్కడి ఇండియన్ల ఇళ్లన్నీ ఎర్ర పెంకు కప్పు గల పొట్టి ఇళ్ళు, తెల్ల రాతికప్పుతోనో ఉంటాయి.

మాత్న నాగరికత భవన నిర్మాణ రూపంలో త్వరత్వరగా చొచ్చుకువస్తూవున్నా, ఈ నేటి క్విటో నగరంలోని సహజ సౌందర్యాన్ని చెడగొట్టలేవనే అనుకోవచ్చు.

టెంపిల్ మానింగ్. ★



ఎంత సరదాగా వుంది!

ప్రతి దుకాణములోను

పిల్లల కొరకు ఆహారము—గ్లాక్సో

ఎంతో ఎక్కువగా

పేర్చబడి వుంది.

ప్రతి దుకాణములోను ప్రతి పట్టణములోను

'సులభముగా దొరుకుతోంది'

అని అమ్మ చెప్పింది

ఇంకా మీకు తెలుసునా

గ్లాక్సోతో నేను బలముగాను

ఆరోగ్యవంతముగాను

పెరుగుతానని.

ఇంతకన్న మంచిది ఏది వుంది!

గ్లాక్సోలో, ఇందుమూలము, తల్లి పాలలో వుండే గుణాలన్ని వున్నాయి. మీ బిడ్డ బలముగాను ఆరోగ్యవంతముగాను పెరుగుటకు కావలసినవన్ని వున్నాయి. గ్లాక్సో బేబీ పుస్తకం ఉచిత ప్రతి (తెలుగులో) 60 న.పై. (తపాలా ఖర్చుల నిమిత్తం) గ్లాక్సో, పర్సు రోడ్, మద్రాసు-2 కు చిరునామాకు పంపండి.



"మాట తప్పితే మా మీదనే నెగ తిర్పుకుంటా తా ఏమిటి?"

"మీ నాన్నగారికి మొన్న ఎప్పుడో ఇండియాలో నిరాహార దీక్ష చేస్తారని చెప్పాను జ్ఞాపకం ఉందా?" (ఈ పద్ధతి అప్పటినుంచే ప్రసిద్ధి పొందిన దవ్వ మాట — ఆ!)

"అంటే ఆకలితో చచ్చిపోదా మనుకున్నారా? మేము వప్పుకోము. ఒక్క రోజు భోజనం మానె య్యండి, కొలంబాగారు కొంచెం ట్రుచ్చియో (కార్సికన్ వంట) తీసుకువచ్చి మీ ముందు ఉంచు తుంది. మీరింక మీ దీక్ష విరమించవలసిందే!"

"మీ వెక్కిరింతలు చాలా దారుణం! నన్ను రక్షిద్దామను కుంటున్నారా? నేను వంటరివాడి నయి పోయాను. నన్ను వేళాకోళం చేసినా వెర్రి వాడిని అవకుండా చూస్తారను కుంటాను లెండి. మీరే నన్ను రక్షించాలి. అయితే. . ....."

"అయితే!" అన్నది మిస్ లిడియా, గంభీ రంగా. "అయితే ఇప్పుడు మీ మహోద్దేశ్యా న్ని నిలబెట్టాలి కదా......" మధ్యలో మాట ఆపి, పక్క పొదల వైపు వెళ్ళి ఒక పువ్వు కోసి తెచ్చింది. "ఇదిగో నా అభయానికి ఒక చిహ్నం."

# కొలంబా

"అహ! మిస్ నెవిల్, నిజంగా నా విషయంలో మీ రింత శ్రద్ధ తీసుకుంటున్నారంటే......"

"ఇదుగో! వినండి, డెల్లా రెబ్బియా గారూ" అన్నది మిస్ నెవిల్ కొంచెం విసురుగా "మీరింత చిన్న పిల్లవారయి పోయారు కాబట్టి మిమ్మల్ని అలాగే చూస్తాను.

"ఇది నా చిన్నప్పుడు జరిగిన విషయం. నా కొక నెక్లెస్ మీద మోజు కలిగింది. మా అమ్మ అది కొని ఇచ్చింది. కాని, 'ఇది వేసుకున్నప్పు డెల్లా నీకు ఫ్రెంచి బాగా రాదనే సంగతి జ్ఞాపకం చేసుకో' అంది. దాంతో ఆ నెక్లెస్ మీద నాకున్న మోజు కొంచెం తగ్గింది. అయితేనేం, ఫ్రెంచి చదవటం మొదలు పెట్టాను ఈ ఉంగరం చూశారా? దీనిలో పొదిగినది ఈజిప్షియన్ 'స్కారాబ్' పురుగు (పవిత్ర మయినదని ప్రాచీన కాలంలో ఈజిప్టు దేశంవారు నమ్మేవారు. ఈ పురుగుల్ని కాని, వజ్రంతో చెక్కిన నాటి నమూనాలుకాని, పిరమిడ్‌లలో దాచేవారు ఆ!) పిరమిడ్‌లో దొరికింది ఏమి రాసి ఉందో చూశారా?


(స్కారాబ్) మీద అక్షరాలు కూడా చెక్కినారు. అ 'యుద్ధం' అని చెక్కారు. ఇది నాకు వచ్చిం జీవితమే ఒక యుద్ధం, అని నా నమ్మకం. ప్రాచీ ఈజిప్షియన్ భాష నాకు వచ్చుననుకునేరు. ఇదం ఒక పండితుడు చెప్పాడు. ఈ స్కారాబ్ తీసుకోండి ఎప్పుడయినా ఒక విషాదమయిన కార్సికన్ ఆలో చన కలిగితే ఈ అక్షరాలు చదివి, కొన్ని చెడు ఆ శాలు వదల గలిగినప్పుడే జీవిత యుద్ధంలో గెలుపు సాధ్యం, అని తెలుసుకోండి. అబ్బా, పె ఉపన్యాసమే ఇచ్చానే!"

"మీరు చెప్పినదే అనుసరిస్తాను మిస్ నెవిల్ నేను చెప్పేది వినండి. ...."

"మీకు ఉరిశిక్ష పడిందని వింటే విచారిం గలిగిన స్నేహితురాలు ఒకామె దొరికిందని చెప్ప తున్నారా? మీ పూర్వీకులు కార్పొరల్‌లుకూడా చా బాధ పడతారు లెండి" అని నవ్వుతూ మి లిడియా దూరంగా కపడినతవతం డివైపు నడిచివె పోయింది "నాన్నగారూ, ఈ పక్షుల మీద దళ దళవి మాతో నెపోలియన్ తొప్పుకి వచ్చి, కవిత్వ చదువుతాను, వినండి!"

(ఇంకా ఉంది


## చదువఱ్ఱావు - బి. వి. సత్యమూర్తి



### ఇది మీకు తెలుసా?

భారత దేశం జనాభా ఎంతో తెలుసా? 43 కోట్ల 80 లక్షలు! ప్రపంచ . జనాభా (1961 కి) ఇంచు మించు 300 కోట్లు. (చైనాలో 64 కోట్ల మంది ఉన్నారు!)


ప్రపంచంలో కెల్లా పెద్ద నగరం జపాన్ రాజధాని టోకియో. టోకియో జనాభా 113,70,099 (న్యూయార్కు 106,94,633 )




### ఇది మీరు విన్నారా?

- క్రికెట్‌లో (టెస్ట్ మాచ్‌లో) ఎక్కువ పరుగులు తీసిన భారతీయుడు : వి. మన్కడ్—231 (1955-56 లో న్యూజిలాండ్‌తో ఆడినది )
- 100 మీటర్ల పరుగులో భారత దేశం రికార్డు: 1960 లో మిల్కా సింగ్ 10.4 సెకండ్లు. 1960 లో జర్మనీకి చెందిన ఎ. హారీ రికార్డు: 10.0 సె.


### స్టాంపుల సేకరణ




స్టాంపుల సేకరణ ప్రపంచంలో అన్ని దేశాల బాలబాలికలకు యిష్టమైనది ['హాబీ']గా తెలుస్తోంది. దీని కోసం పెద్దవాళ్ళు కూడా ఎగబడటం కద్దు.


కాంగోలో మన భారత సేనలు ఐక్య రాజ్యసమితికి సాయం చేశాయి. ప్రపంచ శాంతికి ఎంతో మేలు చేశాయి. వారి కోసం ఫస్ట్‌డే కవర్‌లు (తొలి రోజు కవర్లు) అని ప్రభుత్వం యీ ప్రక్క నున్న కవర్‌లను విడుదల చేసింది.

రాకపోకలు రహదార్ల గురించి కాంగో దేశము విడుదల చేసిన కొన్ని తపాల బిళ్ళలు యీ ప్రక్కన చూడండి.




పంపిన వారు

జింకా సుబ్రహ్మణ్యం.




### ఇది మీకు తెలుసా ?

అమెరికన్ అధ్యక్షుని జీతం సాలుకి 1 లక్ష డాలర్లు (సుమారు 5 లక్షల రూపాయలు.) మన అధ్యక్షునిది సుమారు 1,20,000 రూపాయలు.

బ్రిటిష్ ప్రధాని జీతం, సంవత్సరానికి సుమారు 1,33,000 రూ॥

ప్రపంచంలో క్రింది భాషలు మాట్లాడేవారి సంఖ్యలుకొన్ని :

| | | |
|---|---|---|
| ఇంగ్లీషు........... | 28.4 | కోట్లు |
| చైనీస్............. | 46.9 | ,, |
| రష్యన్ ........... | 16.1 | ,, |
| హిందీవగైరా. | 20 7 | ,, |
| స్పానిష్........... | 14.8 | ,, |
| జర్మన్............. | 12.0 | ,, |
| బెంగాలీ.......... | 8 2 | ,, |
| ఫ్రెంచి.............. | 7.1 | ,, |
| తెలుగు............. | 4.0 | ,, |
| అరబం............. | 3 6 | ,, |

ప్రపంచంలో కెల్లా పెద్ద క్రికెట్ స్కోరు: హానీఫ్ మహమ్మద్ 499 (1958-59 లో.)

మోటర్ సైకిల్ స్పీడు రికార్డు: జర్మనీకి చెందిన విలియం హెర్జ్; గంటకి 210 64 మైళ్ల స్పీడ్‌లో వెళ్ళాడు (4-8-1946) 1947 లో జాన్ ఆర్. కాబ్ తన కారు (ప్రత్యేకంగా నిర్మించింది!) గంటకి 394 196 మైళ్ళ స్పీడుతో నడిపాడు.

### మబ్బు గుర్రం

నల్ల నిమబ్బూ గుర్రము నెక్కీ
చల్లగ నింగిని విహరిస్తా!
చక్కనిమామా చుక్కలరేడూ
చంద్రుని యింటా ని బసజేస్తా!!

చుక్కల అత్తయ్యా ప్రక్కను జేరి
చక్కనిపిల్లను యిమ్మంటా!
నల్లనిదయితే నాకొద్దంటా
ఎర్రనిదయితే సరె అంటా!!

కట్నం కానుకలొద్దంటా!
కమ్మనిసుధ నాకిమ్మంటా!
దేవదానవుల నాహ్వానించీ
ఏకపంక్తి విందొనరిస్తా!!

దివిజులందరూ దీర్ఘాయుష్మాన
దివ్యసతీ నావెంబడిరా!
నల్లని మబ్బూగుర్రమునెక్కీ
మెల్లగ భూమికి దిగివస్తా!!

—గొబ్బూరి అప్పారావు

★





పెద్దవాళ్లలా మాట్లాడటం ?

## దేశ రక్షణకై ఆయుధాలు
## ఎంత అవసరమో ఉత్పత్తి కూడా అంత అవసరమే!



# బొమ్మల నుడికట్టు




అన్నిఆధారాలకీ బొమ్మలులేవు! రెండిటి సహాయంతోనూ నుడికట్టుపూర్తిచెయ్యాలి!

## ఆ ధా రా లు:

### అ డ్డం:

1. మన నాడు !
5. చెట్టు ఇందులోనుంచే రావాలి.
7. 24 గంటలు కలవి.
9. 'హస్త—, స్వాతి' తిప్పి రాయాలి.
11. ముందు అని అర్థం వచ్చేమాట. తిప్పి రాయాలి! (ఇనుము అనే మాట వెతికి చూడండి.)
12 శ్రీ కృష్ణుడికి అటుకులు ఇచ్చిన వ్యక్తి.
14. ముల్లుకర్ర.
15. మన రాష్ట్రం రాజధాని మారు పేరు !

### ని లు వు:

1. జనగణమన అధినాయక జయహే—'
2 ఒళ్ళు !
3. ఒక అంకె.
4. చేతిగుడ్డ.
6. చుక్కలు !
8. మెల్లిగా పాకివెళ్ళే ప్రాణులమీద చిప్పలు !
11. పొలము తలకిందు అయింది !
13. సూర్యుడిని కూడా కిందనుంచి పైకి రాయండి
14. శరీర మధ్యభాగము చిందరవందరగా రాయాలి. ('—వంచి పని చెయ్యాలి' అంటారు !) ★



'విజయవంతమైన కెరీర్
అంజలీదేవిది!'

# తెర మీద తెర వెనుక

వీరాజీ

## "కొత్తవాళ్లకి ఆశకన్నా ఆశయం, సుఖం కన్నా శ్రమా ముఖ్యంగా ఉండాలి" అంజలీదేవి

ఆమెను నే నడిగాను కాని మీ అందరికీ నచ్చిన "సీత (లవకుశ) పాత్రయే ఆమెకు నచ్చిన ఉదాత్తమైన పాత్ర" అని తెల్సుగా!

సహన సాధు సద్గుణశీల, పాతివ్రత్యానికి స్త్రీలకాదర్శమూ, మాతృమూర్తి, అయిన పురాణపాత్ర 'సీత' గా ఆమె మెత్తగా నిండుగా నటించింది.

"ఇవాళ అటు తర్వాత ఆమని అహో మంటూ వరిగెత్తే చిన్నపిల్లల వేషాలు వేయడానికి ఏదోలా ఉంటుంది" అన్నదామె.

కాని శ్రీమతి అంజలీదేవి ఫోటోలు చూడండి— పత్రిక కని ప్రత్యేకంగా ఉన్నపళాన తీసిన బొమ్మలున్నాయ్ ఇందులో!

ఇంకా ఆ కనుల లావణ్యం మొహంలోని అందం యింత పిసరు తరగని నటి ఆమె. అందరూ వేస్తున్న పరువంలోని వేషాలకు ఆమె అందరికన్నా తీసిపోదు. మరింత బాగుండొచ్చును కూడా. దేవతల వేషాలు వేయడంవల్ల ఆ పాత్రలకు ప్రాణం పోయడంవల్లా ఆమెలో యింకా 'గ్లామర్' అలాగే ఉన్నది! (కాబోలు)

ఆమాటే అంటే "చెబితినిగా మీరు కూడా ప్రొడ్యూసర్‌ల లాగే అనకండి. నాకు ఏక్షన్ ఉన్నా; సంఘర్షణా, డ్రామా ఉన్న పాత్రపోషణ యివాళ ఇష్టం! అగ్నిపరీక్షగా సవాల్‌గా కాగల పాత్రలు కావాలి," అన్న దామె.

అన్ని పత్రికలూ, అన్ని పుస్తకాలు రకరకాల శీర్షికల క్రింద 'తార అంజలి' ని యిస్తూ వస్తూన్న అనేకానేక చారిత్రక విషయాలను ఇక్కడ చెప్పడం అక్కరలేదనుకుంటాను. ఆమె నాటకాలలో వేస్తూనే నటనా నాట్యాదులు రంగస్థలాన చేస్తూనే వెండితెర కొక అమూల్యతారగా వచ్చి ప్రకాశించింది. దరిమిలాన మాయలమారిలో నిర్మాణరంగాన అడుగు పెట్టింది.

"మా నాన్నగారూ, శ్రీ పుల్లయ్యగారూ" అంటుందామె కృతజ్ఞతతో. తన అభివృద్ధికి, అంతస్తుకీ, శ్రేయస్సుకీ కృషిచేసినవా రిద్దరి పట్లా ఆమె భక్తిశ్రద్ధలు చాలా ఎక్కువ. సరే! 1942 సం॥ లో వరించి వివాహం చేసుకున్న ప్రఖ్యాత సంగీత నిర్మాత శ్రీ ఆదినారాయణరావుగారు—ఈ దంపతులిద్దరి కృషి, శ్రమా చిత్ర పరిశ్రమలోనే డబ్బుతోపాటు కీర్తి ప్రతిష్టలు కూడా పుంజుకు—న్ !

(గత సంచిక తరువాయి)

యంగ్‌మన్స్ హేపీ క్లబ్బులో హాలుగేళ్లు ఈమె వేసిన నాటకాలు దరిమిలాన 1943 లో మద్రాస్ గవర్నర్ ప్రశంసలను పొందడమే గాక గొల్లభామగా చిత్రజగతికి పరిచయం చేశాయి.

ఆరోఏట నట జీవితం ప్రారంభం ఐన ఈమెకు నాటకాళ్లు, సినిమాలు వెరసి విజయ వరంపరగా గొప్ప తారగా శతచిత్రయాత్ర పూర్తయింది.

### శతచిత్రయాత్ర

గొల్లభామ బాలరాజ (జాబిలి) మదాలస మాయారంభ పల్లెటూరిపిల్ల 5. కీలుగుర్రం స్వప్నసుందరి తిలోత్తమ మాయలమారి సర్వాధికారి 11. విరోధి 12. శ్రీలక్ష్మమ్మ కథ స్త్రీసాహసం పేదరైతు ఇన్‌స్పెక్టర్ పరదేశి బంగారుభూమి రక్తరేఖ పక్కింటి అమ్మాయి ప్రజారాజ్యం 21. సంఘం 22. అన్నదాత రేచుక్క 24. అనార్కలి వదినగారి గాజులు జయసింహ సంతోషం జయం మనదే 29. చరణదాసి 30. ఇలవేల్పు అల్లావుద్దీన్ పెద్దరికాలు సువర్ణసుందరి భూలోకరంభ ఆడపెత్తనం రాజనందిని 37 సతీ అనసూయ 38. జయభేరి. (ప్రభుత్వపు మెరిట్ సర్టిఫికేట్) 39. పాండురంగ మహాత్మ్యం భట్టి విక్రమార్క పెళ్లి సందడి 43. చెంచులక్ష్మి బాలనాగమ్మ కులదైవం రాణి రత్నప్రభ జయదేవ రుణానుబంధం శాంత సతీ సులోచన స్వర్ణమంజరి భీష్మ 53 లవకుశ. 51. స్వర్ణమంజరి ఉదంగర్ ఆదిత్తన్‌కనవు కన్నియిన్ కాదలి మంగయర్‌కరశి మాయావతి మర్మయోగి మాయారంభై మాయామాలై మాయక్కారి నిరపరాధి సర్వాధికారి స్త్రీసాహసం ఏళైవులవన్ ఇన్‌స్పెక్టర్ పూంగోదై పొన్‌వయిల్ రక్తపాశం సొర్గవాసల్ మాయాకుదిరై పెణ్ కనవనే కన్‌కండదైవం గృహలక్ష్మి ముదల్‌తేదీ నాగపంచమి డాక్టర్ సావిత్రి టౌన్‌బస్. కాలం మారిపోచ్చి మాదర్‌కుల మాణిక్కమ్ అల్లావుద్దీన్ చక్రవర్తి తిరుమగల్ భూలోకరంభై మణాలనే మంగయ్యిన్ భాగ్యం కన్నియిన్‌శబధం తోళన్ అడుత్తవీట్టు పెణ్ నీలమలై తిరుడన్ నాన్‌సొల్లుం రగస్యం కళ్లైవానన్ ఇల్లరమే నల్లరం మన్నాది మన్నన్ చెంచులక్ష్మి పెన్‌మనమ్ వీరక్కణల్ ఎంగల్‌సెల్వి ఆడవంద దైవమ్ నాగనందిని పంగాలిగల్ లవకుశ ఏక్‌ధా రాజా శుకరంభ లడ్‌కీ నయాఆద్మీ దేవత ఉస్తాద్ స్వర్ణసుందరి నాగదేవత మొ॥నవి.

* * *

అనేకానేక కష్టాలు నష్టాలు గడవాలి, ఢక్కామొక్కీలు తినాలి! శిక్షణ పొందాలి, రేయింబవళ్లు కష్టించాలి! అప్పుడు శ్రమకు దగ్గ ఫలితం దానికి తగ్గ తృప్తి వస్తాయి.



శ్రమా - పరిశ్రమా

**కెరీర్‌ను సీరియస్‌గా తీసుకున్న తార. '49 లో సౌత్‌యిండియన్ ఫిల్మ్ ఛేంబర్ వైస్ ప్రెసిడెంట్ '59 లో సౌత్‌యిండియన్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌గా ఎన్నిక శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ శాశ్వత సెనేట్ సభ్యత్వం.**

శ్రీమతి అంజలీదేవి హిందీ సినిమాల్లో నటించింది. హిందీ ప్రపంచం ఆమెను దక్షిణాదినించి వచ్చిన "మోస్ట్‌గ్లామరస్ డాన్సింగ్‌స్టార్ (శుకరంభ) అంటూ ఆమోదించింది.

హిందీలో ఇప్పుడామె ప్రొడ్యూసర్ కూడా హిందీ సినిమాలలో ఆమె నటించిన రో... ప్రస్తావించాను. "వాళ్లంతా బిజినెస్‌లైక్‌గా ఉంటారు!" అన్న దామె.

శ్రీమతి అంజలీదేవి ఉద్దేశంలో "ప్రేక్షకుల అభిరుచి మారింది."

ఆమెకు చాలా టిపికల్ రోల్సు క్రెడిట్‌లో ఉన్నాయి.

వేరే చోట ఇస్తున్న జాబితాలో (5) (11) (12) (21) (22) (24) (29) (30) (37) (38) (39) (43) (53) ఇలా చాలా ఉంటాయి మంచి చిత్రాలు. ఇంచుమించు అన్ని చిత్రాలూ ఆమెకు తఖీదులే అయ్యాయి!

# "చంద్రసేన రంగులలో తీయాలనుంది"

## విలువైన హాబీలు

ఇప్పుడామెకు హాబీ లేమిటా ? అని అడిగాను.

"సంసారం బాధ్యతా ఇల్లు వాకిలీ, పిల్లలు వాళ్ల చదువులూ— ప్రొడక్షనూ ఇవన్నీ నా హాబీలు కావా ?" అడుగుతుందామె !

ఇద్దరబ్బాయిలు : ఒకడు ఇంజనీరింగు చదువుతున్నాడు. రెండో అబ్బాయి స్కూలు ఫైనలు. పెద్దబ్బాయి పేరు అడిగాను.

"చిన్నారావు అని పిలుస్తాముగాని పేరు చి॥ వీర వెంకట సత్యనారాయణ — రెండో అబ్బాయి చి॥ వలినీ నిరంజన్‌కుమార్ (కుమార్)" వాళ్ల భవిష్యత్తు వాళ్ల అవసరాలు ఇవన్నీ తన హాబీలే.

అక్కడ "పువ్వులూ కాయలూ కోయడం, గొప్పులూ గట్టూ తవ్వడంకాదు — అక్కడ ప్రశాంతంగా గడపడం నాకు ఇష్టం" అన్న దామె.

శ్రీమతి అంజలీదేవిని పాటల సంఖ్య గురించి అడిగాను.

"పాటలు ఎక్కువగా ఉండాలి అన్నా అవదూ— ఇప్పుడు నిడివి మీద నిబంధనలు ఉన్నాయిగా అందాత పాటలు మితంగానే ఉంటున్నా" యందామె!


శరత్ పుస్తకాలంటే ఇష్టమున్న ఈమెకు హిందీ చిన్ననాడే వాళ్ల నాన్నగారు నేర్పించారు. "దరిమిలాన అది ఎంతో ఉపయోగ పడింది."

కొత్తవాళ్ల విషయంలో ప్రస్తావించినప్పుడు "వారికి శిక్షణ అవసరం" అన్న దామె.

సినీరంగంలోనూ కూడా ప్రముఖ తారే !

ఈమె కథ ఈమె చిత్రాలు ఈమె ప్రతిభ గురించి ప్రస్తావించకుండా సినిమా చరిత్ర రాయడం జరగదు. శ్రీమతి అంజలీదేవికి గల అనుభవం బహుశా ఆమె బాల్యం నించీ ఇవాళ్టిదాకా ఉన్న అనేక సంవత్సరాలు అన్నమాట.

ఆమెకు తెలుగు సినిమాల్లో అపురూపంగా అగుపించే ఏక్షన్ రోల్సు వెయ్యాలని ఉండటం ముదావహం.



'శరత్ పుస్తకాలు చదువుతాను' - 'మా సినిమా హిందీ కథ గులషన్ నందా రాసింది' = అంజలీదేవి

## దైవభక్తురాలు

ఈమెకు దైవభక్తి చాలా మెండు. ఇటీవల ఆమెకు 'పూజ' ఒకటే దైనందిన కార్యక్రమాలలో అతి ముఖ్యమైనది. ఇంట్లోనే పెద్ద లక్ష్మీదేవి మందిరం ఉన్నది.

ఇల్లు ఇంటిచుట్టూ ఉద్యానవనం, తోంటే వ్‌లు అన్నీ కనుల పండువుగా ఉంటే ఈ మాదిరిగా ఈ మందిరం శోభాయమానంగా ఉన్నది. లక్ష్మి ఇందులో మూలదైవం అనుకుంటాను. మందిరంలో ఉదయం నిత్యమూ ఆమె పూజలో నిమగ్నమై ఉంటుంది.

"తీరిక సమయాల్లో ఇంకా అవకాశం ఉంటే మా తోటలకు వెళ్తాను" అన్నదామె !

"రంగంలో ఉన్న ప్రలోభనలకు లొంగి చెడిపోకూడదు— పైగా "ధనం" ప్రధానంగా గాక కాస్త ఆశయంకూడా పెట్టుకోవాలి !" అన్న దామె హితవు.

రంగుల చిత్రంగా "చంద్రసేన" కథను భారీ ఎత్తున నిర్మించాల నున్నదామెకు ! బహుశా భవిష్యత్తులో ఇప్పుడున్న తెలుగు హిందీ చిత్రాలవ గానే 'చంద్రసేన' నిర్మాణం ప్రారంభం అవ్వొచ్చును !

## తెలుగు అరవం హిందీ

శ్రీమతి అంజలీదేవి తెలుగు సినిమా రంగంలోనూ, అఖిలభారత

ఆమెకు గల ఆశలు ఆశయాలు ఫలించాయి ! కాని ఆమె పేర్కొన్నట్లే "కళాకారులకు తృప్తి ఎక్కడ ? ఎప్పుడూ వారికి ఇకా మంచికి, ఇంకా లోతుకీ, ఇంకా ఎత్తుకీ వెళ్లాలనే ఉంటుంది" అన్నమాట సమంజసమే —

ఆమె నటన ముందుతరం వారికీ, కొత్తతరం వారికి పాఠ్య గ్రంథంగా ఉపయోగ పడుతుందంటే అతిశయోక్తి కాదేమో.

అందాత ఆమె ఆశయాలు ఫలించాలని, ఇంకా నటించబోయే నిర్మించబోయే చిత్రాలన్నింటా ఆమెకు విజయలక్ష్మి లభ్యంకావా లని, శుభకాంక్షల నందిస్తున్నాను. ★


రంగూ మంగూ
బొమ్మల కథ
పసందైన పండు వెన్నెల!!! పన్నెండు గంటల అర్ధరాత్రి! రంగూ మంగూల కారు జోరుగా పోతోంది......
ఒరేయ్ రంగూ మనం దారితప్పి వస్తున్నాం లాగుంది— వెళ్ళేప్పుడు మనం ఈ దారిని వెళ్ళలేదు తెలుసా.....?
ఔను మంగూ నాకూ అదే అనుమానం వేస్తోంది!.... అదిగో అక్కడే ఎవరో మనుషులు లగెత్తున్నట్టున్నారు!.... వెళ్దాం!
అది ఏదో సర్కసు కంపెనీ లాగుందే! అందరూ అంత హడావిడిగా ఇటూ అటూ పరుగెడుతున్నారెందుకో...?
అదిగో మంగూ ఎవరో ఇద్దరు మనవేపొస్తున్నారు చూడు...
ఏయ్ పిల్ల పిడుగులూ ఆగండీ! ఇంత రాత్రి వేళ ఇక్కడేం పని మీకూ? ఆఁయ్?!
బాస్! త్వరగా రండి. దొంగల్ని పట్టుకున్నాం!!......
దొంగలా?!
ఏదీ నా జంబూను ఎత్తుకుపోయిన దొంగలూ పట్టుకోండి వస్తున్నా....
ఇదుగో బాస్ మన ఏనుగును పట్టుకెళ్ళిన బందిపోట్లు!?
ఏడిసినట్లుంది మీ తెలివి. ఈ పసికూనల్నా మీరు పట్టుకున్నదీ..!
పదిటన్నుల ఏనుగును మేం దొంగిలించామా..??
మీకు కోపమైనా చెబుతున్నాం! అంత పెద్ద ఏనుగును దొంగిలించి ఎక్కడ దాచుకుంటామనుకున్నారు?? ఏదో దారి తప్పి ఇలా వచ్చాం గానీ మీ ఏనుగు సంగతి మాకేం తెలుసూ...??


అప్పుడప్పుడు భలే మనుషులే వీళ్ళు ఆఖరికి మన్ని దొంగల్ని చేశారు
అయినా అంత పెద్ద ఏనుగును దొంగిలించిన వాడెవడైనా ఉంటాడబ్బా... ఎలాగైనా ఆ దొంగ ఆచూకీ తెలుసుకొని తీరాల్సిందే...
రంగూ, మంగూ, కొంత దూరం ప్రయాణం చేశారు .... ఇంతలో తెల్లవారింది!!
ఈ దారి తెలీని దారిలో ఇంకా ఎంత కాలం ప్రయాణం చేయాలో!?
..... మంగూ అదిగో కొండ దిగువ ఓ ఊరు కనిపిస్తోంది చూశావా!
దారి సరిగా తెలీనందువల్ల రంగూ మంగూలు కారు దిగారు......
పద! ఆ ఊరిలో ఎవరైనా వుంటే మన దారి విషయం కనుక్కుందాం!!
రంగూ! ఆగరోయ్! ఇవి ఏనుగు అడుగుల జాడల్లా కనబడ్డం లేదూ!?
ఔను! కొంపదీసి ఇవి 'జంబూ'వి కావు గదా!......
బాబోయ్! అటు చూడూ.... ఎంత పొడుగున్నాడో మనిషీ! ఏనుగు మీద స్వారీ చేస్తున్నాడూ..!!!....
హెయ్ చల్! చల్!
ష్! అరవకూ! అది సర్కసు వాళ్ళ ఏనుగు, జంబూయే! మనం త్వరగా వెళ్ళి ఈ సంగతి సర్కసు వాళ్ళకి చెబుదాం... పద కారు దగ్గరికి!
ఏయ్!? ఖైరో! అడుగు ముందుకు వేశారో చచ్చారే!!
బాబోయ్! అతను మనల్ని చూసేశాడు ఎలా...??
ఏయ్!? ఎవరు మీరు!? ఇక్కడేం చేస్తున్నారు!? ఆ దొంగల ముఠా దగ్గర్నించే నా మీదకు వచ్చిందీ!?!?
ఏ దొంగల ముఠా?
నా పనులన్నిటినీ పాలుపోని పిరికిపందల్లా ఆ కొండల చాటున దాక్కున్న, ఆ దొంగ ఎధవలే కదూ మిమ్మల్ని పంపించిందీ ఆఁయ్!?!?........
ఆ వెధవల ఆటలు ఇక నా ముందు సాగవ్! వాళ్ళని మట్టుపెట్టడానికే ఈ ఏనుగును సర్కసు వాళ్ళ దగ్గర నుంచి సంపాదించాను!
అయితే దొంగల్ని పట్టుకోవడానికే ఇతను ఏనుగను అపహరించిందీ! ఈ సంగతి మనం సర్కసు వాళ్ళతో చెప్పాలి!!......
?
బాబోయ్!
ఇంతలో భయంకరమైన పేలుడు వినిపించింది!
ఢాం
ఢాం


2
రంగా మంగా
బొమ్మలకథ!
జయదేవ్......
దూరపుకొండల్లో నించి వ్యాన్లు వస్తున్నాయి!........
?!
ఆ వచ్చేది సర్కసు వాళ్ళే!!
అదిగో మన జంబూ
అదుగో దొంగలూ
గురిపెట్టి కాల్చండి
చూడు భీమన్నా!.. నువ్వు దొంగల ముఠానుంచి నీ పశువుల్ని దక్కించుకోవాలంటే నీకు ఏనుగు సహాయం కావాలి... మరి ఏనుగు కావాలంటే నువ్వు సర్కసు వాళ్ళని మంచి చేసుకోవాలి!
అదెలాగండ్డీ??
ఆ సంగతి మాకొదిలెయ్! ఆ సర్కసువాళ్ళ దగ్గరకు దానీ!?
అదుగో పిల్ల పిచ్చుకలు! నేనప్పుడే అనుమానించాను
ఏయ్ దొంగలూ పారిపోకండే లంపాట్లో కాల్చేస్తాం...!
ఏయ్! సర్కసు వాళ్ళూ ఆగండే నేచెప్పేదేదో వినండే......
ఏయ్ నిదానించండి! ఈ పొడుగు భీమన్న ఓ మంచి కార్యం చేయడం కోసమే జంబూని అపహరించాడు అతని పని కాగానే మీకు దాన్ని తిరిగి ఇచ్చేస్తాడు!
ఈ పిచ్చివెధవలతో మాకు పని లేదు! మా ఏనుగును అపహరించడంలో మీరిద్దరూనూ, ఈ పొడుగు మనిషికి భాగస్వాములు. కాబట్టి మీ ముగ్గురూ శిక్షితులు!!
అదెంత మాత్రం కాదు! మేం దారి తప్పి ఇలా రావడంలో ఈ భీమన్నా, జంబూ కలుసుకోవడం జరిగింది. భీమన్న చేసినది మంచిదానికే కాబట్టి.............
ఇంతలో సర్కస్ బాస్ అటు వచ్చాడు!......
అదిగో బాస్ మన జంబూ!
అదుగో బాస్ దొంగలూ!
ఏమిటీ! ఈ పసికూనలూ, ఈ పొడుగుమనిషి కలిసే మన ఏనుగును అపహరించారా?
అవున్నాండయ్యా! ఈ పొడుగు భీమన్న మీ ఏనుగును అపహరించాడు... దొంగల్ని పట్టుకోడానికనే......
దొంగల్ని పట్టుకోడానికా? అందుకు మా జంబూ ఎందుకూ??
నేచెబుతాం చూస్తూరూ!


నాపశువులన్నిటినీ తోలుకుపోయిన దొంగల ముఠా ఆ కొండలబాటు నడక్కవుంది: అంత దూరమూ నడిచి పోయడానికీ, ఆ దొంగలను పారద్రోలి నా పశువుల్ని దక్కించుకోడానికే బలమైన ఈ ఏనుగు కావాలి! అందుకే ఈ ఏనుగును మీ దగ్గర నుంచీ అపహరించాను...! క్షమించండి.........
ఇదేం కుదరదనండి బాస్! వీళ్ళందరూ కలిసి నాటకం ఆడుతున్నారు ఈ వెధవన్ని దండించి తీరాల్సిందే.....!?
బాబోయ్ నాయనోయ్ చచ్చాం!
మర్యాదగా నా గడం తీసేదూకే! దుమ్ము దులుపుతా జాగ్రత్త!
!! !
బాబోయ్ బలే బలవంతుడేనే ఇతనూ!
ఒరేయ్! భీమన్నా శాంతించు! నాళ్ళని విడిచిపెట్టు!
ఎంతైనా భీమన్నా నువ్వు మాకు తెలీకుండా మా ఏనుగును తీసుకెళ్ళడం అపరాధమే...!
అందుకే క్షమించమని ప్రార్థిస్తున్నా! నా పశువుల్ని దక్కించుకొన్నాక మీకెంత జరిమానా విధిస్తే అంత చెల్లించేస్తా సరేనా...!?
కనీసం బందుగ కొండైనా మీ జంబూను ఓ రెండ్రోజులపాటు భీమన్న దగ్గర ఉండనీండి! అతనికి పశువులూ దక్కుతాయి! దొంగల ముఠాని పట్టిపెట్టడమూ జరుగుతుంది!
నువ్వే చిన్న సహాయం భీమన్నకు చెయ్యాలయ్యా! నీ జంబూని ఎలాగూ తిరిగి ఇచ్చేస్తానన్నాడుగా బొడుగవారా పాటూ.... ఊ అను తాతయ్యా......!
ఊ!
రంగూ మంగూల లాంజా మాటలు బ్రహ్మాండంగ పని చేశాయి!
ఊ.... సరే... భీమన్నా నీవు మంచి కార్యం కోసమే నా సహాయం అర్థిస్తున్నావు కాబట్టి నీకొక్క ఏనుగునే కాదు నా సిబ్బందినీ కూడ ఇస్తున్నా! సరేనా!
భలే భలే!!
మీరు చేసిన సహాయానికే బాలా కృతజ్ఞుడేని! ఇంతకీ మీరెవరో చెప్పరు కారేం??
మేం రంగూ మంగూలం! దారి తప్పి ఇలా రావడం జరిగింది
ఒరేయ్ డుంబూ, సుబ్బూ, కిట్టూ. మీరందరూ వెళ్ళి గుఱ్ఱాలను తీసుకురండి భీమన్నకి లవాజమా... ఆ దొంగలను పట్టుకొనే సరైన పాఠం చెబుదాం! ఊ, కదలండి!
కాసేపట్లో సరుసు ముఠా గుఱ్ఱాలతో తరలి వచ్చింది రంగూ మంగూలూ కూడ సిద్ధమయ్యారు!......
నేనూ, రంగూ మంగూలం వెళ్ళి దొంగల ఉనికిని తెలుసుకుని వస్తాం. అంతవరకూ మీరందరూ ఇక్కడే ఉండండి....! రంగూ! మీరు కుడి వైపుగా వెళ్ళండి....! నేను ఎడమ వైపు!!
రంగూ మంగూలు కుడి వైపు కొండల దగ్గరికి వచ్చారు...! వాళ్ళకో అద్భుత దృశ్యం అగుపించింది......!!
?


3
రంగూ మంగూ
బొమ్మల కథ!
జయదేవ్....
అక్కడే గుట్టలమీద ముసుగు మనుషులు అగుపించారు!.........
అదుగో దొంగలు!! అదిగో పశువులూ!
మంగూ! అటు చూడూ....... దొంగలు పశువుల్ని ఒక గుహలోకి తోలుతున్నారు!!
ఇంతలో ఒక దొంగ, వెనక రంగూ మంగూలు రావడం చూసి తుపాకీ పేల్చాడు!
ఢాం
బాబోయ్! తుపాకీ దెబ్బ గుర్రానికి తగిలింది! పాపం!
ఫరవాలేదు! మంగూ నువ్వో పని చేయాలి! చెబుతా-!
ఊఁ! వేగంగా పరుగు తియ్! నేనిక్కడే పొంచి వుండి దొంగల ముఠాని వెంబడిస్తా!
అలాగే... ఒక్క నిముషంలో.......
మంగూ వెళ్ళిన మరుక్షణం రంగూ గుహ ద్వారం చేరాడు! ఆపాటికక్కడ దొంగలెవ్వరూ లేరు!.........
?!
....గుహ ద్వారానికో బ్రహ్మాండమైన తలుపు వేసి వుంది!!
బాబోయ్! ఇంత పెద్ద తలుపే! దొంగలు బహుశా లోపలున్నారేమో!
అయితే ఈ గుహలోకి వెళ్ళడం ఎలా?!.... ఈ గుహకి మరో ద్వారం ఏదైనా వుండేమో వెతకాలి!?
రంగూ గుహ చుట్టూ తిరిగాడు.... అతనికో చిన్న బిలం అగుపించింది....!
ఈ బిలం గుండా లోపలికి వెళ్ళగలనేమో చూడాలి!
రంగూ బిలం గుండా పాకసాగాడు...........
అదుగో దొంగలూ అదిగో పశువులమంద!
ఇంతలో....


దొంగల నాయకుడు రంగూని పసిగట్టాడు!
ఒరే జగ్గూ ఆ కుర్ర కుంకని ఇలా లాక్కు రారా! అహ్హా హ్హా!
ఏయ్ ఎవడ్రా మీరు? నా ఆవరణలో అడుగెట్టడానికి ఎన్ని గుండెలురా నీకూ... ఆఁ ఏఁ? ఒరే వీణ్ణి చెట్టుకు కట్టేయండిరా!
పాపం! రంగూని దొంగలు చెట్టుకు కట్టారు
ఇక్కడ భీమన్న పడమట కొండలన్నీ గాలించి వచ్చాడు!
ఛ్ఛీ! దొంగల జాడేమీ అగుపించలేదు! రంగూ మంగూ లేర్? వాళ్ళింకా రాలేదా?? వాళ్ళ సంగతేమైనట్టు??
అదుగో మంగూ మాత్రం వస్తోంది!
DEV CIRCUS
భీమన్నో! మేం దొంగల్ని తూర్పు కొండల దగ్గర చూశాం! వాళ్ళు మీ పశువుల్ని ఓ గుహలోకి తోలారు! రంగూ అక్కడే పొంచి వున్నాడు! మనం వెంటనే బయల్దేరాలి!!
త్వరగా కదలండీ!?
మరుక్షణం భీమన్న అండ్ కో గుహ ద్వారం చేరుకుంది!
బాబోయ్! ఇంత పెద్ద అలలపే?!
పగలగొడితే సరి!
పిరికి పందలు! దాక్కున్నారు!
మీ రంగూ ఏడీ?? అగుపించడం లేదే???!
CIRCUS
ఔను! రంగూ ఏడీ?? ముందు రంగూను వెతకాలి!
రంగూ ని వెతుకుతూ మంగూ బిలం దగ్గరికి వచ్చింది!
ఒక వేళ రంగూ దీని గుండా లోపలికి వెళ్ళాడేమో??
మంగూ బిలం గుండా లోపలికొచ్చింది!
బాబోయ్ మా రంగూని కట్టి పడేశారు! ఈ విషయం భీమన్నతో చెప్పాలి!!......
మంగూ త్వర త్వరగా వెనుతిరిగింది!
భీమన్నా! బాబయ్యా! త్వరగా రండి...... రంగూని దొంగలు....


4
రంగు
బొమ్మల కథ!
జయదేవ్.....
రంగూ పట్టుబడ్డాడన్న వార్త వినగానే భీమన్న కెక్కడలేని కోపం వచ్చింది!
హాహ్హాహ్హా యిహం.... కౌఅ భీమన్న సహించడు! ఒరే! దొంగ పీనుగుల్లారా పసి కందు మీదనట్రా మీ సాహసం సాలు? మిమ్మల్నేం చేస్తానో చూసొక్కండి రోఁ............
ఇటు సర్కస్ బాస్ కూడా అదే కోపం మీదున్నాడు!
ఒరేయ్ డుంబూ సుబ్బూ, కేట్టూ పేల్చం ఉరుం తుపాకులూ.... ఆవాం వాం వా!
మరుక్షణం తుపాకీలు భయంకరంగా పేలాయి! తుపాకీ గుండ్లు గుహ తలుపుకి తగులుతు న్నాయి!!
గుహ తలుపు చెక్కుచెద రకపోగా.... భీమన్న జంబూ కేదో హుకుం జారీ చేశాడు!??
జంబూ ఘీంకరిస్తూ బలంగా తన కుంభ స్థలంతో తలుపును మోద సా గింది!!
జంబూ బలానికి గుహ తలుపు ఆ గలేక చిన్నాభి న్నమైంది....! భీమన్న పరివారం హర్షాకారాలతో గుహంలోపలికి చొచ్చుకొచ్చింది!..........
దొంగల ముఠా ఈ దృశ్యం చూసి తారెత్తి పోయింది!
బాంబాయ్! భీమన్నొస్తున్నాడు
వీడికెంత సిబ్బందెక్క డిదబ్బా?
చచ్చాను! నాకు ఏ-ఏ-ఏనుగంటే భయంరోయ్
భీమన్న పరివారం వీర విహారం చెయ్యసాగింది....!



ఇంతలో సర్కస్ బాస్ రంగూ కట్లు విప్పాడు!
థాంక్స్ తాతయ్యా
పరేయ్ రంగూ మన భీమన్న దొంగల్ని చిత్తు చిత్తు చేశాడు! తెలుసా?!
ఒరే దొంగ పీనుగా..... నా దగ్గరటోయ్ నీ ఆటలు?
దొంగల నాయకుడు దెబ్బ రిపేరు కాగా పరుగు లంకించుకున్నాడు!
బాబోయ్...... నాయనోయ్!
ఇతో జంబూ వదిలేదు వాణ్ణి!..........
సభాష్ జంబూ మంచి పని చేశావ్!
భలే భలే!
సభాష్! దొంగల నాయకుడు చిక్కాడు...! జయం మనదే ... భీమన్నకూ జై... జై ఒరేయ్ కిట్టూ భీమన్న పక్కవాళ్ళి బైటికి తోలు! ఒరేయ్ డుంబూ చూపకా మిగిలిన దొంగ వెధవల్ని కట్టి మన వ్యాన్ లో కుక్కు! పోలీసులకప్పజెబుదాం!!.......
ఒరేయ్ కిట్టూ నన్ను బైటికి లాగరోయ్!
నోట చెప్పలా బాస్ అంత పెద్ద డైలాగు మాటాడొద్దని....
బాస్! ఇదుగో సోడా!
రంగూ మంగూల్లారా మీ వల్ల సర్కసు వాళ్ళ స్నేహమూ లభించింది.... నాపకు పులూ దక్కాయి! దొంగల పీడా వదిలింది! మీకు బాలా ఋణంల్లు!
హాహా! టాంక్సు కాదు భీమన్ని థాంక్సు అనాలి
ఇంత బలశాలులైన మీరు మా సర్కసుకంపెనీలో ఎందుకు చేరకూడదూ అని!!
నాకూ యిష్టమే నాయ్! ఇదే నా పక్కవాళ్ళి ఏం చేయమనా అనీ!
వాటిని నాకు అమ్మేయండయ్యా నేనోడున్నాను గా........
భీమన్న సమ్మతించాడు.....
రంగూ! యిహ మనం ఇంటికి వెళ్దాం మూర్ఖమైన నాన్నా వాళ్ళు మన్ని వెతుకుతుంటారేమో!
అహా! ముందు సర్కసు చూసి మరి వెళ్దాం!
మరునాడే సర్కసు కంపెనీ బ్రహ్మాండంగా దండోరా వేయించింది......
దేవ్ సర్కస్ నేడే చూడండి! కలియుగ భీముడు మిస్టర్. భీమన్న ఇంకా ఎన్నో విచిత్రాలు చూపుతారు!!
సర్కసులో
రంగూ మన నాన్నగారోయ్!
అద్భుతం! ఆశ్చర్యం!
అంత ఏనుగును పైకెత్తడమే!
రంగూ మంగూలు వాళ్ళ నాన్నని కలుసుకున్నారు!.....
సమాప్తం.




దైవజ్ఞ పొతూరి శ్రీరామమూర్తి

### గ్రహస్థితి

మిధునంలో రాహువు, కటక సింహాలలో సూర్య శుక్రులు, సింహంలో బుధుడు, కన్యలో అంగారకుడు, ధనస్సులో కేతువు, మకరంలో శని, మీనంలో గురువు, మిధున కటక సింహ కన్యలలో చంద్రుడు.

## 16-8-1963 శుక్రవారము మొదలు 22-8-1963 గురువారము వరకు

### మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

కష్టపడితే ఉపయోగం ఉంటుంది. స్నేహితుల మాటలను నమ్మి వ్యవహారాలలో నిర్లక్ష్యంగా ఉండవద్దు. వృత్తి వ్యాపారాలలో ధనలాభం సామాన్యంగా కనుపించినా పనులు చురుకుగా జరుగుతవి. మిమ్మలను చిక్కు పెట్టటానికి ప్రయత్నించినవారు అణగిపోతారు. ఆందోళన కలుగ తగిన వార్తలు తెలుస్తవి. తోటివారితో చాలా జాగ్రత్తగా మాట్లాడవలసిన సమయం. ప్రయాణాలు సౌఖ్యంగా జరుగుతవి. అవసరము, అనవసరము తెలుసుకోకుండా ధనవ్యయం చేస్తారు. వినోద కార్యక్రమాలకు అకస్మాత్తుగా ఆటంకం రాగల అవకాశాలున్నవి. కుటుంబ విషయాలలో ఉత్సాహం చూపలేక పోతారు. 21, 22 తేదీలలో ఆదాయవృద్ధి, అధిక శ్రమ.

*   *   *

### వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

చేయి జారి పోయిందనుకొన్న ఫలితం మరొక రూపంలో లభిస్తుంది. మనోబలం బాగుంటుంది. వృత్తిలో కలుగబోతున్న నష్ట కష్టాలను జాగ్రత్తగా తప్పించుకొన గలుగుతారు. కుటుంబ విషయాలలో మనశ్శాంతి, సుఖము లభిస్తవి సహజంగా పదిమంది వలన ఆదరణ పొందతగిన సమయం. క్రొత్తవారి స్నేహం లభిస్తుంది. మధ్యవారి మాటలను లెక్కకు తీసుకొని ఆత్మీయులతో పేచీలకు దిగవద్దు. నిష్కారణంగా కొన్ని సమయాలలో నిరుత్సాహము, విరక్తి తోచగల సమయం. వారాంతంలో శైత్య ప్రకోప లక్షణాలు కనుపిస్తవి. శుభకార్య ప్రయత్నాలు కలసి వస్తవి. మాటలలో మిమ్మలను మోసం చేసే వారుంటారు. జాగ్రత్త. 20, 21 తేదీలలో కార్యసిద్ధి, ప్రయాణం.

*   *   *

### మిధునం :

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

సమయంలో త్యాగం కనపరచ వలసి వస్తుంది. అందువల్ల అనేక సమస్యలు తెలియకుండా విడిపోతవి. కుటుంబ అనారోగ్యాలు, ఖర్చులు పెరుగుతవి. బంధుమిత్రులు నిష్ఠురాలు మాట్లాడటానికి ఎదురు చూస్తూ ఉంటారు. అయినా వృత్తి ఉద్యోగాలలో పలుకుబడి, ప్రోత్సాహము బాగుంటవి. స్నేహితులకు మీ సహాయం బాగా ఉపయోగించగలదు. ఇంతకు ముందు నిర్ణయించకుండా ఉన్న కార్యక్రమాలలో సాహసం చూపగలుగుతారు. తీర్థయాత్రలు చేస్తారు. ఇతరుల మాటలవల్ల కలిగే ఆదుర్దా క్రమంగా తొలగిపోతుంది. ఇతరులలో కలిసి చేయు (సమిష్టి) కార్యాలలో భేదాభిప్రాయాలు వస్తవి. ప్రస్తుతం మీరే సర్దుకొని పోవటం అవసరం. 19, 20 తేదీలలో ధనలాభం, క్రొత్తవారితో స్నేహం.

*   *   *

### కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

ఈ వారంలో మొదటి భాగం అంతా ఏదో కారణం లేని నిరుత్సాహం ఆవరించుకొంటుంది. అప్రయత్నంగా కలసి వచ్చిన కార్యములను కూడా సాగించలేక పోతారు. వృత్తిలో మీ ప్రయత్నాలు ఒకదాని కొకటి సంబంధం లేకుండా శ్రమ పడతారు. సంతోషకరమైన వార్తలు తెలుస్తవి. శారీరకంగా సుఖం కూడా తక్కువ అనే చెప్పవచ్చు. 18, 19 తేదీల నుంచి క్రమంగా శ్రమ తగ్గుతుంది. వ్యవహారాలలో అనుకూలత కనుపిస్తుంది. వస్తు వాహనాలమీద ధనం వినియోగించ తగిన సమయం. మీ మాటకు విలువ లభిస్తుంది. చిన్న చిన్న తగాదాలు వచ్చి సమసి పోతవి. క్రమంగా భారం తగ్గించుకొంటు ముందుకు పోగలుగుతారు. మీ పనులు మీకు అసంతృప్తికరంగా తోచవచ్చు. కాని, ఎదటివారికి ఎక్కువ సంతృప్తిని కలిగిస్తని. 18, 19 తేదీలలో లాభ వార్తలు, అధికారుల ఆదరణ.

*   *   *

### సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ప్రస్తుతం మీరు ప్రయత్నించే పనులు శక్తికి మించినట్లు తోచగల సమయం. అయితే ఏదీ ఆగదు. మాట తొందరవల్ల కొన్ని సమయాలలో గుట్టు బయటపడే అవకాశాలున్నవి వృత్తిలో ఎంత శ్రమనైనా లెక్కపెట్టకుండా నిర్వహించగలుగుతారు. ఈ వారంలో ఎంతడబ్బు వచ్చినా ఏదో ఒక కార్యక్రమంలో వినియోగిస్తు తిరిగి ఎదురు చూస్తు ఉంటారు. వ్యవహార రంగంలో వీలున్నంతకు సౌమ్యంగా పరిష్కరించుకొనటం మంచిది. కుటుంబ విషయంలో ఆందోళన, అనవసరమైన సందేహాలు మిమ్మలను క్రుంగదీయగల అవకాశాలున్నవి. ఇంతకు ముందు కన్నా మీ ఆరోగ్యం కొంత బాగుంటుంది. 17, 18 తేదీలలో దుబారా, కష్టవార్త.

### కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

శుభ సంతోష సూచనలు బాగుంటవి. ఏ విషయంలోనైనా ఖచ్చితంగా మాట్లాడుకొనవలసి ఉంటుంది. ఇంతకుముందు ఎదురించిన పనులు ఈ సమయంలో సహజంగా జరిగిపోతవి. ఉద్యోగ వృత్తులలో విరోధులవల్ల ఇబ్బందులు వస్తుంటవి. ఐతే దైవానుగ్రహంవల్ల అన్నీ తొలగిపోతూ ఉంటవి. ప్రయాణాలు చేస్తారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. పాత స్నేహితులు కొందరు విరోధించగల సూచన ఉన్నవి. ఈ సమయంలో భారీగా ధన వ్యయం చేయతగిన ఏ వ్యవహారము తలపెట్టటం మంచిదికాదు. దొంగతనంగా వస్తువులు పోయే అవకాశా లున్నవి. లాటరీ, చట్టా వ్యాపారం వంటి పనులలో ఆశ పడవద్దు. వారం రెండవ భాగంలో దేహ శ్రమ అధికం. 16, 17 తేదీలలో ఆదాయ భంగం. శుభవార్త.

*   *   *

### తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

సమయం అనుకూల మైనది. మీ అభిప్రాయానుసారంగా నడచుకొనే మనుష్యులు లభిస్తారు. తమ హోదా చూపి మీచేత వృథా శ్రమ చేయించుకొనేవారు కూడా ఉంటారు. మీ వేర్పులవల్ల ఇతరులకు బాధ కలుగకుండా ఫలితం దక్కించుకొంటారు. మీ సౌఖ్యం నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. ఉత్సాహం బాగుంటుంది. ఉత్తర దిక్కునుంచి శుభవార్తలు తెలుస్తవి. బంధువుల నిమిత్తం శ్రమపడ వలసి వస్తుంది. వృత్తి ఉద్యోగాలలో పొరపాట్లు వస్తూ ఉంటవి. ఈ సమయంలో వేళకు మీ ఇష్టానికి తగినట్లుగా నిద్ర ఆహారములు అమరటం కష్టం. వృత్తిలో మిమ్మలను ఎంతో ఆశ పెట్టిన సంఘటనలు చివరకు సాధారణంగా జరిగిపోతవి. అధికారులతో వివిధమైన పేచీలు రాకుండా చూచుకొనండి. కీర్తికోసం ప్రాకులాడటంవల్ల భారం పైన వేసుకొని బాధపడవలసి వస్తుంది. 21, 22 తేదీలలో శ్రమకరమైన పనులు.

*   *   *

### ఈ వారము ధరలు

వనువుధర కొంచెం తగ్గి తిరిగి ముందున్న స్థితికి వస్తుంది. నూనెల ధరలలో తేజీ లక్షణం కనుపిస్తుంది. నూలు ధరలో నిలకడ తక్కువ. పెద్దగా పెరగదు. మిర్చికి కొద్ది గిరాకి వస్తుంది.

## వృశ్చికం:

(విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

మనస్సు తేట పడుతుంది. సాహసంగా ప్రవర్తించవలసి వచ్చినా ఒక నిర్ణయంతో ముందుకు సాగగలుగుతారు. ఇతరుల అవసరాలకు మీయొక్క సహాయ సంపదలు అవసర మవుతవి. విద్యా వినోద సంబంధమైన చర్చలలోను, కార్యక్రమాల లోను పాల్గొంటారు. బంధుమిత్రులు కూడా మీ అభిప్రాయానుకూలంగా వస్తారు. దూరపు ప్రయాణాలు చేస్తారు. వృత్తి ఉద్యోగాలలో కూడా అభివృద్ధికరమైన మార్పులు కనుపిస్తవి. ముందు ఆలోచన చేయకుండా ఇతరులతో ఒప్పుకొన్న బాధ్యతలవల్ల మానసికంగా శ్రమ పెరుగుతుంది. విశ్రాంతి కూడా తక్కువ. నౌకరులతో చాలా అనునయంగా పోవలసిన సమయం. క్రొత్త మనుష్యులతో చేయు పనులు ముందుగా కట్టుదిట్టంగా ఉండటం అవసరం. కుటుంబంలో శ్రమ తెలియకుండా జరిగిపోతుంది. 20, 21 తేదీలలో ధనలాభం, సంఘ కార్యాలు.

* * *

## ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిది. ఇంతకుముందు మీరు చెప్పిన మాట మీకే ఎదురు తిరగగల అవకాశా లున్నవి. ఈ సమయంలో ప్రతి చిన్న పనీ ధనం మీద ఆధారపడి ఆగిపోయే అవకాశా లున్నవి. శుభకార్య ప్రయత్నాలలో ఆటంక లక్షణా లున్నవి. చల్లని మాటలతోనే మీ మనస్సును చికాకు పరచేవారుంటారు. మీలో కొన్ని సమయాలలో చికాకు, యోచన లేకుండా మాట్లాడటం ఏర్పడే అవకాశా లున్నవి. సంఘ కార్యాలలో పాల్గొంటారు. తలవని తలంపుగా వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహకరమైన మార్పులు వస్తవి. అప్పులను నమ్ముకొనటం కన్నా ఇతరుల సహాయంతో కార్యసిద్ధి పొందగలుగుతారు దైవ కార్యాలు శ్రమతోను, పట్టుదలతోను సాగించవలసి ఉంటుంది. పిల్లలకు కొంచెం అనారోగ్యం సూచించి నెమ్మదిస్తుంది. వారం చివరలో ఆదుర్దా కలిగే వార్తలు తెలుస్తవి. 19,20 తేదీలలో లాభవార్తలు, ప్రయాణ సూచనలు.

* * *

## మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ప్రతిష్ఠకోసం శ్రమ చేసినా చివరలో ఆర్థికంగా ఫలితం కూడా బాగుంటుంది. ధనలోపం వల్ల కలిగిన భయాందోళనలు తీరిపోతవి. ప్రతి ఒక్కరు చెప్పినది ఆచరించటానికి పూనుకోవద్దు. మీ ఆదాయము, వ్యయము, వృత్తి ఉద్యోగాది కార్యక్రమాలు యథాప్రకారం నడచిపోతూంటవి. అయితే అత్యాశకు పోయినప్పుడు మాత్రం దండగపడటం జరుగుతుంది. ధన, కుటుంబ విషయాలలో మనస్సు కుదుట పడుతుంది. మిత్రులతో వాదులాడుకొనతగిన స్థితి వచ్చి తప్పిపోతుంది. సంతోష వార్తలు తెలుస్తవి. ఏ విషయంలో మరొకరి సహాయం ఎదురుచూడతగిన పరిస్థితులు ఏర్పడవు. వ్యాపార రంగంలో మంచి సమయం. దూర ప్రయాణాలు చేయవలసి వస్తుంది. విలువగల వస్తువులు కొంటారు వృత్తిలో హోదా తనంతో పదిమంది వలన మంచి తనము, లాభము కూడా పొందగలరు. 18, 19 తేదీలలో అశాంతి, ధన వ్యయం.

* * *

## కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

చేయగలమా లేదా అని యోచించుకోలేక పోతారు. సహవాస దోషం సాహసానికి దారితీస్తుంది. ఆర్థిక పరిస్థితులు కొన్ని సమయాలలో ప్రోత్సాహకరంగా ఉంటవి. కాని, శ్రమపడుతూ ఉంటారు. విద్యారంగంలో ప్రతిబంధకాలు వస్తవి. తోటి వారు అసూయతో మాట్లాడగల సమయం. ఆరోగ్యం జాగ్రత్త. బంధువులు అనుకూలంగా ఉంటారు. సంఘంలో విసుగుదలను పుట్టించే వాతావరణం కనుపిస్తుంది. అంతస్తు తెలియకుండా స్నేహం చేయవద్దు. వీలున్నంతవరకు ఋణభారం పెరగకుండా చూచుకొనండి. ప్రస్తుతం వృత్తిలో అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా జరుగవు. ఒక సమయంలో మనస్సంకట స్థితి ఏర్పడి సంతోషంగా పూర్తి అవుతుంది. 17, 18 తేదీలలో అనారోగ్య బాధలు, నిరుత్సాహకర వార్తలు.

* * *

## మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

ఎంత కఠినమైన పనిని కూడా పట్టుపట్టి చేయగలుగుతారు. ఇతరుల బెదిరింపులను నిర్లక్ష్యం చేయగలరు. న్యాయంగాను, గౌరవంతోను ఫలితం పొందగలుగుతారు. శుభకార్య ప్రయత్నాలలో ఉత్త యోగం ఉంటుంది. పిల్లల ఆరోగ్యం సరిగా ఉండదు. ప్రస్తుతం మీరు కుటుంబ విషయాలలో చాలా మృదువుగా వ్యవహరించ గలుగుతారు. బాహ్య విషయాలలో ప్రయాసను తగ్గించుకొంటారు. పెద్ద మొత్తాలు ధనం వస్తుంది. ఆభరణాలు మొదలయినవి కొంటారు. ఈ సమయంలో మీ చెవికి వచ్చు వార్తలను నిజములని నమ్మి ఏవిధంగాను తొందరపడవద్దు. ఉష్ణాధిక్యంవల్ల బాధపడవలసి వస్తుంది. వారాంతంలో ఇతరులు మీకు చేసే అపకారమే ఉపకార మవుతుంది. 16, 17 తేదీలలో మనస్సులో సందిగ్ధ స్థితి స్వల్ప లాభం. ★



# ప్రేమకు పగ్గాలు

13 వ పేజీ తరువాయి

కవరు అటూ ఇటూ తిప్పి చూసుకున్నాడు భాస్కరం.

"ఇంటి దగ్గర్నుంచి" అనుకుంటూ చింపేడు.

పిన్ని రాసింది. వసంత దస్తూరీలో ఉంది ఉత్తరం. పిన్ని స్వయంగా ఉత్తరాలు భాస్కరానికి రాయదు. "నేనేం ఇంగిలీషు చదువులు చదవలేదు. నీ చెల్లిని పంపించావుగా ఒళ్లోకి. దాని చేత రాయిస్తాను" అంటుంది. తన కొడుకు తానురాసే తప్పులను ఒకవేళ ఉంటే గమనించడం ఆమెకు యిష్టంలేదు.

"భాసడెంత చదివినా వాలోని తప్పులు పట్టడానికికాదు" అన్నది ఆమె నమ్మకం.

"చిరంజీవి భాస్కరానికి అమ్మ ఆశీర్వచనములు. ఇక్కడంతా క్షేమం. మీ నాన్నగారు ఆరోగ్యముగా కోర్టు కచేరీ పనులు చూసుకుంటున్నారు. చిరంజీవులు సరళా బాబూ బుద్ధిగా ఉన్నారు. అన్నయ్యను చూస్తా మంటున్నారు. చిరంజీవి వసంత వీణ పాఠాలు నేర్చుకుని వస్తున్నది. అది కూడా అన్నయ్యను చూడాలని ఉందని అంటున్నది. వీలైతే ఒకమారు వచ్చి నన్నూ పిల్లలను చూసివెళ్ల వలెను. నీకు అక్కడి భోజనము సదుపాయము బాగులేదేమొ. ఆరోగ్యం జాగ్రత్త.."

ఇలా అన్ని సంగతులు రాసిన తర్వాత పిన్ని ఎట్టకేలకు నాలుగో పేజీలో అసలు సంగతి రాసింది —

"నీకు పై ఏడాది వివాహానికి సమ్మతమేనన్న మాటను ధనమ్మగారి చాత రాఘవేంద్రం వియ్యంకుడుగారు ఒప్పించారుట! వసంతకు మనం అనుకున్న లాంఛనాలకు సమ్మంధం ఖాయ పర్చుకోమని ధనమ్మగారన్నదట. అంచాత నువ్వు వసంత పెళ్లి స్థిరపర్చుకోమని రాస్తే ముహూర్తం పెట్టించుకోవచ్చును. నీ వివాహ విషయంలో ఇంక నీకు పదేపదే చెప్పలేకుండా ఉన్నాను. చి॥ సురేఖ నాకు మీ నాన్నగారికి నచ్చింది. గ్రహించు— ఆరోగ్యం ఆలోచనలతో పాడుచేసుకోకు— నాకు బెంగగా ఉంటుంది. కట్నం నువ్వు వద్దన్నా నమ్మతమే కాని ఆలోచించు...."

— అని రాసింది పిన్ని. ఆమెకు భాస్కరం మీద అనుమానం ఉన్నది. మళ్ళీ భాస్కరం ఉత్తరం రెండో సారి చదువుకున్నాడు.

"పిన్నీ ! నువ్వు చెడ్డదానివైనా ఎందుకు కాకపోయావమ్మా" అనుకున్నాడు.

కట్నం పుచ్చుకోడమా ? మానడమా అనద్ది కాదే సమస్య— అసలు సురేఖను తాను ఎలా ఒప్పుకుంటాడు? ధనమ్మగారికింత అహంకారం ఉంటుందనుకోలేదు.

ఆఖరికి ముకుందరావును వసంతకు చేసుకోడం వల్ల ఆమెకు రాగల లాభంగాని తాను సురేఖను వివాహమాడకపోడంవల్ల రాగల నష్టంగాని ఏమీలేదు. కదా ?

మనుషుల సంస్కారం వాళ్ల అహంకారం కోసరం ఇటువంటి క్లిష్ట సమస్యలను వెయ్యడంవల్ల పెరుగుతుందా ?

ధనమ్మగారిదంతా ఆలోచించినా బాగున్ను. అసలు సురేఖకు తెలుసుకదా ? సద్భావనతో

తనకు స్నేహమున్నదని. సురేఖ ఎందుకు చెప్ప కూడదూ ?

"నా పిచ్చిగాని ! నేను చెప్పగలిగేనా పిన్నితో, పిన్నీ నేను పద్మావతిని ప్రేమిస్తున్నాను అనీ...." పేలవంగా నవ్వుకుని లేచాడు భాస్కరం.

"ఏది ఏమైనాసరే వసంతపెళ్లి ఐతీరాలి' అను కున్నాడు గట్టిగా.

స్వయంగా నేనే వెళ్లి వసంతపెళ్లి స్థిరపర్చుకుని మరీ వస్తాను. అనుకున్నాడు— ఆ రోజు శనివారం ప్రొఫెసర్‌గారి ఇంటికి వెళ్లి,

"సార్ ! నేను సోమవారం రాను సార్.. మా చెల్లి పెళ్లి ఖాయమైంది. ఇప్పుడు రైలెక్కి పోతున్నా" న్నాడు.

"వెరీ గుడ్ !" అన్నాడు ప్రొఫెసర్. పైగా నాలుగు ప్రశ్నలూ అడిగాడు.

"కొందరు ప్రొఫెసర్లంటే కేర్ చెయ్య రోయ్ ! అంచేతే వాళ్ళు "అల్టిమేట్‌గా" అనుభ విస్తారూ" అన్నాడు— కేవలం తానో సృష్టికర్తలా నిలబడి.

"నేను చెప్పిందే వెళ్లను సార్" అని భాస్కరం నవ్వుతూ వచ్చేశాడు.

పద్మావతికి చెబితే బాగుణ్ణుగాని— వాళ్ల ఇల్లు ఎటో, అదీగాక నేరుగా వెళ్లి వాళ్ల ఇంటిముందు నిలబడి ఏమని కేకవెయ్యాలి ?

"ఐనా రైలు వేళఐపోయిందే"నని చివరకు సాకు చెప్పుకుని నేరుగా టెలిఫోన్ దగ్గరకు వెళ్లాడు.

సురేఖ వాళ్ల హాస్టల్‌కు ఫోన్ చేశాడు. సురేఖ వచ్చింది. "హల్లోవ్ సురేఖా స్పీకింగ్"

"నేను....నేనూ భాస్కరాన్ని.... నేను బెజవాడ వెడుతున్నాను చెబుదామని పిలిచాను."

"........"

"మా చెల్లాయి పెళ్లి "ఫిక్స్" ఐంది సురేఖ గారూ !...."

ఎట్టకేలకు "కంగ్రాచ్యులేషన్స్" అన్నది సురేఖ.

"మీరు ఈ విషయం విని ఆనందించాలి. మీ దొడ్డమ్మగారి చలవే ఇదంతా......"

"సరిలెండి........నాకు ఈ విషయం చెప్పాలను కోడం........"

"పద్మావతి వాళ్ల యిల్లు నాకు తెలీదండీ...... మీరే కాస్త సోమవారం చెబుతారుగా....."

"అలాగే"

"మీకు నేను థాంక్స్......"

"అక్కర్లేదు లెండి......" అంతే.

ఆమె ఫోను పడేసిందని తోచింది. దాంతో సిగ్గు పడ్డాడు; నొచ్చుకున్నాడు కూడా. భాస్కరం— రైలుకు వేళైంది — తొందరలో అన్నీ మరిచి పోయాడు.

సురేఖకు అతగాడి ప్రవర్తన కించిత్ కోపాన్ని తప్ప మరేం తెప్పించలేదు.

"ఇద్దరిమధ్య నాటకమా? ఇది" అనుకుంది.

"వసంత పెళ్లి అవ్వాలీ అంటే దొడ్డమ్మ సర్తులేమో తనకు తెల్సు—అంటే......అంటే..... భాస్కరం....... భాస్కరాన్ని తను......తనూ...... ఛీ......"

తన కాళ్లక్రింద భూమి చెరిగిపోయినట్లైంది. "తను పద్మావతికి మొహం చూపించ లేదిక."

**రూముతోకి ఎలాగో వెళ్లి కూలబడిపోయింది,**

"హే భగవాన్! ఇదేం కర్మ"

భాస్కరంలోని ఔదార్యాని కర్థం చేతక సక్క ర్లేక పోయింది సురేఖకు.

"తన అంతస్తూ ధనమూ రెండూ పద్మావతి కన్నా ఎక్కువ గనుక—తన చెల్లి పెళ్లి సాకు ఎలాగా వచ్చింది గనుక—తన దొడ్డమ్మకి ఇతగాడు మాట ఇచ్చాడు" అనిపించింది.

"కాని, కట్నం వద్దన్నాడు?" అదో ప్రశ్న.

"తలనొప్పి—అబ్బా" అనుకుంది. పనిమనిషి సూకాలమ్మను మాత్రలు తెమ్మని పంపించింది.

"అన్నట్లు సోమవారం డిబేటుంది"—ఏదో నవలలో పేర్కొన్నట్లు సినిమాలో పాడినట్లు "ఖేసరా సరా" అనుకుని లేని ఉషారు తెచ్చుకుంది—'డిబేట్' గురించి ఆలోచించాలనుకుంది.

# 25

"పరిస్థితులను తూచి, బేరీజువేసి సమ్మంధాలను నిర్ణయించాలనుకునే రోజులు మారి, రాను రాను యువతీ యువకులు మొదట గాంధర్వంగా కూడ పలుకుకుని ఆనక ఎన్నో అవాంతరాలు గడిచి గట్టెక్కే కథగా మారింది పెళ్ళి."

ఆరోజు సాయంకాలం డిబేటులో మాట్లాడ వల్సిన "ప్రేమలా — పెళ్ళిళ్లా" విషయానికి తయారవుతున్నది సురేఖ.

పద్మావతి వచ్చింది. కాని, సురేఖ గమనించనే లేదు. సురేఖకు వక్తృత్వపు పోటీలో పాల్గొనా లన్న, సర్దాకన్నా మాటాడి, నలుగుర్నీ మెప్పించాలీ, అనే పట్టుదలే ఎక్కువ.

"ఏమిటోయ్ అంత తీవ్రంగా ఆలోచిస్తు న్నావ్?" పద్మావతి స్నేహితురాలి కనులు వెనుక నాటుగా వచ్చి మూసి, అంతలో చేతులు తీసేసింది. ముందుకు వంగి, సురేఖ మొహంలోకి చూసింది.

"గాంధర్వం గొప్పదా? ప్రేమకి మంత్రాల పెళ్ళి గొప్పదా?" అని ఆలోచిస్తున్నాను.

"సరే, శాకుంతలోపాఖ్యాన మన్న మాట" నవ్వింది పద్మావతి. "గాంధర్వం గొప్పదేగాని, సాక్షులు ఉండరు........ఉన్నా పంచ భూతాలేగాని వాటికి నోరూ, వాయీ లేదూ........"

"ఆకాశవాణి పలుకుతుందిగాని, ఆ రోజులు పదిలేసెయ్.....ప్రకృతం మనం వక్తృత్వం తయారు చేస్తున్నాం ....... నెచ్చెలీ! వర్తమానంబునకు రమ్మ"—సురేఖ చివాలున లేచి స్నేహితురాలి భుజాలుపట్టి కుర్చీలో కూలదోసి 'డ్రమటిక్'గా నించుంది.

"అదా? రాణిగారి తాపత్రయం......సరే ఆ నాగుడు మీరే ఆలోచించుకోనుడు. నేను చెప్ప డస్పి తిని........"

"ఏం తిని........?"

ఇద్దరూ విరగబడి నవ్వుకున్నారు.

"అది కాదోయ్! నీతో పనుండి వచ్చాను" అంది పద్మ సీరియస్‌గా.

"చెప్పు" బుద్ధిగా కూర్చుని గెడ్డం క్రింద చెయ్యి ఆన్చుకుంది సురేఖ.

"నాకేమిటో భయంగావుంది సురే......"

సురేఖ గ్రహించకపోలేదు పద్మావతి ఆంతర్యం.

"ఎందు కేమిటే!" అన్నదాప్యాయంగా.

"ఏ ప్రేమకోసమై ఇంత సాహసం చేశానో అదే చివరికి నన్ను ముంచేస్తుందేమోనే......"

**"ఛా! ఏం మాటలవి?"—సురేఖ స్నేహితురాలిని**

తారించిందిగాని, తనకే మాత్రం ఆ ధైర్య మెక్క డిది?

"ఒక్కమాట అడగనా?" అన్నది ఎట్టకేలకు సురేఖ స్నేహితురాలిని బరువుగా చూసి.

"వెయ్యి మాట లడుగు......అమ్మకి ఇవేమీ తెలియవు.......తను నేను కేవలం 'ఎం. ఏ' చదువుకే ఇంతదూరం వచ్చా ననుకుంటోంది ....... ఇంత సాహసం చేస్తానూ అంటే తను భయపడుతుంది. ఇక నువ్వు ఒక్కతివే ఉన్నావు ........ అడుగు సురేఖా! నీ ఇష్టమొచ్చిన ప్రశ్న లడుగు......"

"నువ్వు నువ్వు......భాస్కరంగారిని అపార్థం చేసుకోలేదు కదా?"

"అంటే......"

"అతను నిన్ను నిన్ను......"

సిగ్గుపడ్డది. అంతలో మొహం ఎర్రవార జేసు కుంది. ఆవేశంగా "దగా చేస్తున్నా రనా అంటావ్?" అన్నది పద్మావతి కన్నీళ్లు నింపుకుని.

"ఛీ! ఛీ! అదేం మాటలే.......మనం ఒక్కో సారి మనుషుల వాత్సల్యాన్ని......ఒక దానికి మరో కటిగా అర్థం చేసుకోవచ్చునుగా."

సురేఖ క్షమాపణ చెప్పుకుంటున్నట్లు అన్నది కాని, "సురేఖా! నువ్వు నన్ను నిందిస్తున్నావు" అని దుఃఖపడ్డది పద్మావతి.

"ఛా! లేదయ్యా! నేను నిన్ను ప్రేమిస్తున్నాను. ఇందులో నువ్వు భ్రమ పడ వల్సిందేమీ లేదు."

నేస్తం తల ఆప్యాయంగా నిమిరింది సురేఖ— పద్మావతి ఆ పిల్ల గుండెలమీద తల ఆన్చుకుంది.

"భాస్కరంగారు గత నాలుగు సంవత్సరాల లోనూ, ఇప్పుడున్నంత గంభీరంగా ఏనాడూ లేరబ్బా" అన్నది.

"ఔను పద్మా! పురుషుడి సమాజం వేరు— అక్కడ అతని ఉనికి వేరు. కేవలం వ్యామోహాల తోనూ, ఆవేశాలతోను అతగాడు — జీవితంలోని ప్రధాన సోపానాలను కట్టుకోడు. అందుకు ఆధారా లను, ఆసరాలను అంతస్తుల ఛాయను, హోదాల ఆస్కారంతోనూ, వేసుకుంటాడు ... సామాజికమైన అతని ప్రతిపత్తికి హోదా వస్తున్నప్పుడు 'ప్రేమ' ను మింగేస్తాడు.......హాలా హలంలా గొంతులో

# ప్రేమకు పగ్గాలు

దాచేసుకుంటాడు."

జీరపోయిన కంఠమే అయినా, సురేఖ స్పష్టంగానే తన భావాన్ని పద్మావతికి చెప్పింది.

"అంతేనంటావా? మా అమ్మ ఈ సమాజంలో నాకు కాబోయే భర్తకు ఒక గౌరవ ప్రదమైన ఉనికిని ఇవ్వడానికి చాలినంత సంస్కారాన్ని నాకు ఇవ్వలేదంటావా?"

"అది వ్యక్తులు నిర్ణయిస్తారు. మనం కాదు. బహుశా భాస్కరంగారికి గల బాధ్యత లెల్లాంటివో నువ్వూహించావా?"

"ఎన్ని ఉన్నా ఆయన మగవాడు......మా అమ్మ ఎదురీది, నిభాయించి నన్ను ఇంతదాన్ని చేసిందే......తాను పురుషుడై నిభాయించలేడా?"

"ఒక్కోసారి అహంకార జనితమైన పట్టు దలల కోసరం మనం అంతా బందీల మవుతాం పద్మా!"

సురేఖ ఇంత వింతగా మాట్లాడటాన్ని పద్మా వతి విస్తుపోయి విన్నది.

"ఏమిటోయ్! నువ్వు నాకు ఇవాళ ఇలాంటి బోధ చేస్తున్నావ్..........'ప్రేమ', 'పెళ్ళి', 'చదువూ' అన్నీ వృథాగా నేను అల్లుకుంటున్న చిక్కు ప్రశ్నలే నంటావా?" హతాశయై అడి గింది.

"అబ్బే లేదు......నే నేదో డిబేట్ ధోరణిలో పడి నిన్ను ఈ బాధనంతా పెట్టాను. ఎందు కంటావా?" సురేఖ మాట మార్చింది. "వెనుకటికి మా ఫ్రెండు ఒకామె ఉండేదిలే.......ఆమెకు ఒకబ్బాయి ఉత్తరాలు రాసేవాడు. ఎంత తియ్యగా రాసేవాడనుకున్నావ్?"

"నీ కెలా తెలుసు" పద్మావతి కూడా సంభా ళించుకుని, నవ్వు తెచ్చుకుని అడిగింది.

"తెల్సులే—ప్రేమలేఖలు నీ ఒక్కతెకే వస్తా యనుకోకు!" సురేఖ నవ్వింది.

"సరే! చెప్పు......"

"నువ్వు లేపోతే నే చస్తాననేవాట్ట" సురేఖ కళ్ళు పెద్దవిచేసి రెండు క్షణాలూరుకుంది.

"పాపం!" అన్నది పద్మావతి.

"అది సరే ఇది విను......ఆనక ఆ కుర్రవాడికి మాంచి సమ్మంధ మొకటి చూశారుట వాళ్ళవాళ్ళు"

పద్మావతి చాలా నొచ్చుకుంది. "నువ్వు ఇంత నీచంగా ఆలోచిస్తున్నావు. నా ప్రేమ గురించి" అని కించపడ్డది.

"లేదు ఇది నీ ప్రేమ వైనంకాదు ఒక కథ— కథ కూడా కాదు వాస్తవికతయే........ఎందుకంటే మనిషి అంత సుళువుగా చచ్చిపోలేడు. పరిస్థితుల నించికూడా తప్పించుకు పోలేడూ. అయితే ఒక్కోసారి విపరీతమైన ప్రలోభనలకు లోనవుతాం కదా" లేచింది సురేఖ "రావోయ్! సినీమాకు పోయొద్దాం" అంటూ.

"నిజమే—నా భయం నువ్వు వూహించావు గాని, భాస్కరంగారు మాత్రం అలా కాదే ఏమం టారో తెలుసా? ఆయనని, నేను 'మెస్మరైజు' చేశానుట........తాను........తాను......."

"ఆఁ! నీ భాస్కరంగారు తాను బెజవాడ వెళ్తున్నా నని, నీకు చెప్పమనీ నిన్న నాతో ఫోన్‌లో చెప్పారు" కొంచెం చులకనచేసి అన్నది సురేఖ.

"అలాగా"........ ఖిన్నురాలైంది పద్మావతి.

"వాళ్ల చెల్లాయి పెళ్ళి స్థిరపడిందిట."

"ఔను మరి మా ఇల్లు తెలియదుగా......" పద్మావతి తనను తానే ఓదార్చుకున్నది.

సురేఖకు పద్మావతి మీద జాలి వేసింది. ఈ వెర్రి బాగుల్ది తల్లినీ, కాపురాన్ని కూడా తీసుకుని ప్రేమ కోసం—నమ్ముకున్నవాడి సామీప్యం కోసరం వచ్చే సింది. నేనేం చెయ్యను?—"దొడ్డమ్మా నువ్వు మంచి దానివి కాదు" అనుకుంది.

రిక్షాలో సినీమా హాలుకి బయలు దేరారు. తోవలో ఎవరూ మాట్లాడలేదు.

"మా దొడ్డమ్మ మంచిది కాదు" అన్నది సురేఖ, ఒకసారి గభిక్కున.

"మధ్యలో అదేమిటోయ్!" అడిగింది పద్మా వతి.

"మధ్యలోకాదు మొదట్లోనే"


"భాస్కరంగారి పిన్నమ్మగారు చాలా మంచి వారుట" అని పద్మావతి నవ్వింది. సురేఖ కూడా నవ్వింది నవ్వి "అవి నీ కెలా తెల్సు?" అడిగింది కొంటెగా.

"ఆయనే చెబుతారు......"

"నీ వూసు ఆవిడకు తెలుసునా?" సురేఖ ప్రశ్నకు పద్మావతి తల దించుకుంది. "సమయం రావాలిగదా!" అన్నది.

"నేను మీ అమ్మగారిని చూస్తానోయ్!" అడిగింది సురేఖ అనుకోని ఈఆప్యాయతకు పద్మావతి విస్తుబోయి "రేపు సాయంకాలం మా ఇంట్లోనే భోంచేసివడుక్కుందికిరా" — అన్నది స్నేహితురాలిని దగ్గిర్కి—

(ఇంకా వుంది)



# వంటగది వీరుడు

17— వ పేజీ తరువాయి

లేకుండా ఉన్నాను ఇప్పటికయినా పారిపోయావా సరే, లేదా నీ పని పట్టించే నైట్ ఒకడు ఎదురయ్యేట్లు న్నాడు!"

ఆపైన త్వరలోనే ఆకుపచ్చ కవచం, డాలు, ఈటె ఉన్న నైట్ ఎదురయ్యాడు.

"అమ్మాయిగారూ, మా తమ్ముడితో వస్తున్నారేమిటి?" అని అడిగాడు.

"అయ్యో, తమ్ముడు కాదు. అతన్ని దొంగతనంగా చంపిన ఒక వంటగది పనిమనిషి!" అన్నది లిన్నెట్.

"దుర్మార్గుడా! అని కేకవేశాడు పచ్చ నైట్. "నిన్ను హతమారుస్తాను."

"కవచం లేకుండానే మీ తమ్ముడిని చంపాను. నీతో పోట్లాడడమంటే భయం వేస్తోం దనుకున్నావా?" అన్నాడు గారెత్.

ఇద్దరూ కలియబడ్డారు. ఈటెలు తునకలయి పోయాయి. కత్తి యుద్ధం చేశారు. కొంతసేపు తర్వాత పచ్చ నైట్ గుర్రం మీదనుంచి దిగవలసి వచ్చింది. గారెత్ కూడా కిందకు దూకాడు.

"పచ్చ నైట్ గారూ! ఇంకా ఈ వంటవాడిని బతకనిస్తారేమిటి?" అని అడిగింది.

పచ్చ నైట్ కోపం పట్టలేక కత్తితో ఒక్క వేటు వేశాడు. దాని ధాటికి గారెత్ డాలు రెండు చెక్కలయింది. కాని గారెత్ చేతికి మిగిలిన డాలు ముక్క విసిరి పారవేసి, కత్తి రెండు చేతులతోనూ పట్టుకుని బలంగా పచ్చ నైట్ నెత్తిమీద కొట్టాడు. అతనికి తల దిమ్మెక్కి కింద పడిపోయి రక్షించమని వేడుకున్నాడు. (ఇంకా ఉంది)

# ఆడంబరాలను విడనాడండి
# దేశసంపదను వృధా కానీయకండి

దురభిప్రాయంలో వుంది. జనమంతా మన దేశంలోకి మధ్య ప్రాచ్యంనుంచి బంగారం దొంగరవాణా అవుతోం దనే నమ్మకంతో ఉన్నారయె పాపం!

ఇంక రెండో ప్రశ్న. ఇప్పుడు మన మంత్రులు ఉపమంత్రులు ఈ దేశం పట్టుకు తిరగటం కూడా యుద్ధ ప్రయత్నాల కిందకే వస్తుందా? తన మంత్రివర్గం పెడుతున్న అధిక వ్యయాన్ని అదుపు చేయటానికి ప్రధాన మంత్రి పెడముఖం పెట్టారు. జీవనవ్యయం పెరగటం వ్యాపారమాంద్యాలతో పాటు ఇది కూడా చేరి ఇదివరకే దుయ్యబడుతున్న ప్రతిపక్షాలకు మంచి బలం చేకూర్చింది. తమ ఆజ్ఞలకు, సందేశాలకు ప్రజలు తు. చ. తప్ప కుండా అనుసరిస్తారని కాంగ్రెసు నాయకుల నమ్మ కానికి ఈ రోజుల్లో కాలదోషం పట్టింది. ఇంకా వాళ్లా నమ్మకంలోనే ఉంటే నిజంగా విచారించ దగ్గ విషయం. అంతేగాదు, ఓ ప్రక్క పార్టీలో జనమంతా కైరాన్‌పై విచారణ జరపమని గోలెడుతున్నా మన ప్రధానమంత్రి శ్రీ కైరాన్‌కి 'కితాబ్' లు ప్రసాదించటం నిజంగా శోచనీయ మైన విషయం.

దేశాన్ని సుసంఘటిత పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయం 'అబద్ధాలకోరు పత్రికలు' గాక ప్రధాని మనస్సుకి ప్రతిబింబాలనే పేరుగల పత్రికలే వెల్లడించాయి.

**చాలా విషయాలు రూఢిగా తేలాల్సివుంది. ప్రభుత్వం నిర్ణయాల కోసం ఊగులాడటం మానివేసి తన కెంత అహితమనిపించినా త్వరలో నిర్ణయాలు తీసుకోవాలి. రెండోది కాంగ్రెసు ముందు తన ఇల్లు చక్క బెట్టుకోవాలి. మూడోది స్వర్ణ నియంత్రణం, నిర్బంధ పొదుపులాంటి ప్రజాభీష్ట వ్యతిరేక పథకాలకు నీళ్లొదులుకోవాలి. నాలుగోది ధరలను అదుపులోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అసలన్నిటికన్నా ముఖ్యంగా ఈ కాంగ్రెసు మంత్రుల వ్యయ 'దాహం'ను కాస్త చల్ల పరచాలి.**

ఇదివరకు నే చెప్పినట్లే అయింది. వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం పని అయిపోయింది. వీలైనంత త్వరలో దాని శ్రార్ధ కర్మ ముగించా లనే ప్రయత్నంలో మునిగిపోయింది ప్రభుత్వం ఈ పరిస్థితులవల్ల అంటే ఈ ఒప్పందాన్ని మనం నిరాకరించటంవల్ల భారత్ అమెరికా సంబంధాల ఎలా ఉంటాయనేది కొంతకాలం పోతేగాని తేలదు భారతదేశం అంటే చాలా దేశాలకు నమ్మకం పోవచ్చు. చైనా, పాకిస్తాన్‌లు తమ ఇష్టం వచ్చినట్లు ప్రచారం చెయ్యనూ వచ్చు. ఈ విష

# న్యూఢిల్లీ లేఖ

7 వ పేజీ తరువాయి

యముపైన మన పత్రికల వివిధ వ్యాఖ్యానాలు చూద్దాం.

"ఏదో పనిలేక, అసహజంగా చేస్తున్న విమ ర్శలు ఆధారంగా మనం వాయిస్ ఆఫ్ అమెరికా సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకో వటం మన బలహీనతను నిరూపిస్తుంది' అని 'ఆంధ్రపత్రిక' వ్రాసింది.

వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పం దంలో భారత ప్రభుత్వపాత్ర ఎంత సున్నితమైందో, క్లిష్టమైందో వివ రిస్తూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్—"ఒక

ఒప్పందాన్ని చేసుకుని, —మొదట మాకు సరిగా అందులో కిటుకులు అంతుబట్టలేదనేటువంటి సాకులతో, మానుకోవాలనుకోవటం పిరికితనం, అశక్త దుర్జనత్వం అనిపించుకుంటుంది. ఈ ప్రవర్తనం రాజకీయంగా

## న్యూఢిల్లీ లేఖ

క్రూరతనపు చేష్టక్రింద జమకట్టి ప్రపంచం నవ్వులపాలు చేస్తుంది తప్ప మనం సాధించేదేమీ లేదు. ఒక్కళ్లుకూడా మనం చేసినపని మెచ్చుకోరు !" అని వ్రాసింది.

రాడారు పరికరాలు విమానాల సహాయంలాగానే వాయిస్ ఆఫ్ అమెరికా ట్రాన్స్‌మీటరు కూడా, చైనీయుల దురాక్రమణ భయంలో ఉన్న మనకు చేసే సహాయ మనీ, ప్రస్తుతం (ఈ వ్యాసం వ్రాసేనాటికి) జరుగుతున్న అమెరికా—భారత చర్చలవల్ల అపోహలు తొలగిపోవచ్చు, కనక ఈ ఒప్పందాన్ని శీఘ్రంగా అమలు జరపాల్సి ఉంటుం

ని 'హిందూ' అభిప్రాయం.

పై ఒప్పందం మీద చెలరేగిన దుమారం పట్ల తన అసంతృప్తిని వెల్లడిస్తూ 'దినమణి' పత్రిక "ఈ ఒప్పందం రద్దవుతుందనే వదంతు లున్నాయి. పరువు ప్రతిష్ఠలు వదులుకోటం కన్న ట్రాన్స్ మిటరు అప్పగించటమే మంచిది. దీనికి సంబంధించిన మన మంత్రివర్యులు ఒప్పంద నిరాకరణంవల్ల ఏర్పడే పరిణామాలను గూర్చి ఆలోచించి ఉండాల్సింది. మనస్సు మార్చుకోవటం మరింత అపత్కారి మవుతుంది. మన పరువు ప్రతిష్ఠలకు పెద్ద దెబ్బ. దీనివల్ల నష్టం భారతదేశానికే ఎక్కువ. మన దయా ధర్మంతో బ్రతకాల్సిన అవసరం అమెరికా కేమాత్రం లేదు. మన మియ్యకపోతే ఆ దేశం వాడుకునేందుకు సింహళం, పాకిస్తాన్, ఫిలిప్పీన్‌లాంటి వెన్నో ఉన్నాయి" అని పేర్కొంది.

"ఈ ఒప్పందాన్ని వీలైతే సవరించాలి. వాయిస్ ఆఫ్ అమెరికాకు అఖిలాసియా ప్రసారకేంద్రంగా భారతదేశం పనిచేయరాదని" మాత్రం "విశాల సన్ధ్రి" సలహా ఇచ్చింది.

ఈ ఒప్పందంవల్ల భారత తాటస్థ్యానికి భంగం కలుగుతుందని ఈ విధానాన్ని భగ్నంచేసే ఒప్పందాన్ని దేన్నీ కూడా భారత ప్రభుత్వం ఆమోదించకూడదని 'కేసరి' వ్రాత.

"అమెరికా భారత దేశాల ప్రచారం ఒకే ట్రాన్స్‌మిటరులో జరిగితే భారతదేశం అమెరికాకు తానిసైవట్లు లోకం భావిస్తుంది గనుక, ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి" ఇది నవశక్తి అభిప్రాయం. అసలీ ఒప్పందానికి కారకుడు, సమాచారశాఖ ఉపమంత్రేనని ఈ పత్రిక అంటున్నది కూడా. మన తటస్థ విధానానికి తగ్గట్టు ఈ వి. వో. ఏ ఒప్పందం లేదని 'జైహింద్' వ్రాసింది.

'ప్రజాతంత్ర' పత్రికకు ఈ వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం కాని, పాశ్చాత్య దేశాలతోటి సంయుక్త వైమానిక విన్యాసాలకు మన ప్రభుత్వం ఆమోదించటంగాని పెద్ద అభ్యంతరాలుగా తోచలేదు. అన్నిటికన్న దేశభద్రత, రక్షణ ముఖ్యమని ఈ పత్రిక అభిప్రాయం.

ఈ ఒప్పందం మన ముఖ్య సిద్ధాంతాలకు ఆమడదూరంలో ఉన్నట్లు 'సందేశ్' పేర్కొంది. ఈ ఒప్పందంవల్ల మన 'సర్వతంత్ర స్వాతంత్ర్యానికి' భంగం కలుగుతున్నది కనుక ఇది నిరాదరణీయమని 'లోక్‌సత్తా' పేర్కొంది.

వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందంపై సంపాదకీయ వ్యాసంలో 'చంద్రిక' దేశీయాంగ మంత్రికి కూడా తెలియకుండా ఇలాంటి ఒప్పందం జరగటం అనుచితమని పేర్కొంది. అంతేకాక "వర్ధానిలుగేళ్ల కిందట మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు బి. బి. సి. ప్రసారాలను మనం రిలే చేయటం మానుకున్నాం. అలాటి ప్రసారాలు మన సర్వసత్తాకతకు భంగం కలుగుతుందనే అనుకున్నాం" అని కూడా ఈ పత్రిక వ్రాసింది.

కేరళ జనతా ఈ విషయాన్ని చర్చిస్తూ సిద్ధాంత రూపంలో ఈ ఒప్పందాన్ని ఆహ్వానించినా ఈ ప్రసారాలపై భారతదేశం అదుపు బాగా అధికారం అవకాశం ఉండేట్లుగా ఒప్పందాన్ని సవరించాలని సలహా యిచ్చింది. ఇందుకుగాను "వాయిస్ ఆఫ్ అమెరికా' తన ప్రసారాల వ్రాత ప్రతులను పరిశీలనకు మనకు ఇవ్వాలని కూడా ఈ పత్రిక సూచించింది. ★



పునర్జన్మలో నాగేశ్వరరావు, కృష్ణకుమారి

## అవీ - ఇవీ - అన్నీ

11—వ పేజీ తరువాయి

పిలుస్తుంది. ఆవు తిరుగు ముఖంపెట్టి పొలంలో ఉన్న మల్లయ్యను తీసుకువచ్చి తిరుపతమ్మను చూపిస్తుంది. విషయం గ్రహిస్తాడు. తెలుసుకుంటాడు. మరదలు తిరుపతమ్మను ఇంట్లోకి తీసుకువెళ్లబోతాడు. తల్లి, భార్య అడ్డు వస్తారు. వారిద్దరిపై చెయ్యి చేసుకోబోతాడు. వారిద్దరూ పారిపోతారు. మరదల్ని ఇంట్లోకి తీసుకొనిపోతాడు.

తిరుపతమ్మగా కృష్ణకుమారి, అత్త వెంకమ్మగా సూర్యకాంతం, తోటికోడలు చంద్రమ్మగా హేమలత, మల్లయ్యగా గుమ్మడి పాల్గొన్నారు.

16 మండి 20 వరకు దేవాలయం సెట్టు వేశారు. అందులో నృత్య ప్రదర్శన,

భావ, రాగ, తాళ యుక్తమైన కూచిపూడి నాట్యాన్ని రాజసులోచనతో చిత్రీకరణ చేశారు.

"కౌగిలి కైలాసం —నా సామి—రావోయి—
నాకోసం ......
కౌగిలే — నీ కౌగిలే — కైలాసం .... "

పై పాట దాశరథి వ్రాయగా లీల పాడగా రికార్డు చేశారు. ఈ పాటనే చిత్రీకరణ చేశారు.

రాజసులోచన, ఎన్. టి. రామారావు, రమణారెడ్డి, సుజాత, రమాదేవి—100 మంది పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు. ఇప్పటివరకు 7 పాటలను రికార్డు చేశారు. 6 పాటలను చిత్రీకరించారు. ఒక పాటను చిత్రీకరణ చేయాలి. మరొక పాట రికార్డుచేసి చిత్రీకరణ జరపాలి. ఈ చిత్రంలో మొత్తం పాటలు 8. రికార్డు చేసియున్న పాటను చిత్రీకరణ చేయడం, మరొక పాట రికార్డుచేసి చిత్రీకరించడం, క్లైమాక్సు కూడా షూటింగ్ చేయడం జరుగుతుంది. చిత్రం

## అవీ-ఇవీ-అన్నీ

పూర్తి అవుతుంది. ఆగస్టు వెలాఖరులోగా సెన్సారు అవుతుంది.

ఈ చిత్రంలో యన్. టి. రామారావు, గుమ్మడి, రమణారెడ్డి, మిక్కిలినేని, చదలవాడ కుటుంబరావు, రామకోటి, కృష్ణకుమారి, రాజసులోచన, సూర్యకాంతం, సురభి బాలసరస్వతి, హేమలత, ఛాయాదేవి, సుజాత, రమాదేవి, జయలక్ష్మి మొదలగువారు నటిస్తున్నారు.

### పీటలమీద పెళ్లి

కే. శే. ఘంటసాల బలరామయ్య కుమారుడు కృష్ణమూర్తి బి. ఆర్. ప్రొడక్షన్సు బేనర్ క్రింద "పీటలమీద పెళ్ళి" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రారంభించి చాల కాలమైంది. తిరిగి ఈమధ్య ఫిలిమ్ సెంటర్ స్టూడియోలో షూటింగ్ ప్రారంభించారు. చాలవరకు పూర్తి అయింది.

ఈ చిత్రంలో జగ్గయ్య చలం, రమణమూర్తి, గుమ్మడి, రమణారెడ్డి, జానకి, కృష్ణకుమారి మొదలగు లగువారు నటిస్తున్నారు.

సంగీతం: అశ్వద్ధామ, స్టూడియో. ఫిలిం సెంటర్ నిర్మాత, దర్శకుడు: ఘంటసాల కృష్ణమూర్తి.

### "ప్రభావతీ ప్రద్యుమ్నం"

జులై 25 వ తేదీ ఉదయం 8 గం. 51 ని. లకు శాస్త్రయుక్తంగా మంత్రాదులతో ఆర్యన్ ప్రొడక్షన్స్ వారు తమ చిత్రానికి ప్రారంభోత్సవము చేశారు.

ప్రారంభోత్సవానికి యస్. వి. రంగారావు, తాపీ ధర్మారావునాయుడు, ఆకెళ్లశాస్త్రి, శ్రీ కృష్ణా పిక్చర్స్ డిస్ట్రిబ్యూటర్సు అధినేత యస్. ఎస్. మూర్తి, సన్యాసిరాజు, ఆది ఇరానీ, ఘంటసాల, చలం, అమరనాథ్, హరనాథ్, రఘురామయ్య, జి. వరలక్ష్మి, శారద, ఆదోని లక్ష్మి, లక్ష్మీకాంతం ఇత్యాదులు హాజరయ్యారు.

ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే తాపీ ధర్మారావునాయుడు, మాటలు: దాసం గోపాలకృష్ణ, సంగీతం: ఘంటసాల, ఛాయ: ఆదిఇరానీ, కళ: వలం, నృత్యం: హీరాలాల్ అండ్ వేణుగోపాల్, కూర్పు: వీరప్ప, స్టూడియో: మెజస్టిక్, దర్శకత్వము హుస్సూరు కృష్ణమూర్తి, నిర్మాతలు: నాగయ్యనాయుడు, చంద్రశేఖర్.

సి. ధర్మారావు. ★



'మంచిరోజులు వస్తాయి'లో కాంతారావు.

# త్యాగరాజస్వామి కీర్తన

['సామజవరగమన' హిందోళరాగంలో ఉన్న ప్రసిద్ధమైన త్యాగరాజ కీర్తన. జి. ఎన్. బాలసుబ్రమణ్యం పాడిన ఇ. పి రికార్డు ఒకటి ఉంది. ఈమధ్యనే చిట్టిబాబు వాయించిన వీణ రికార్డు మరొకటి విడుదల అయింది. ఇందులో స్వరాలమార్పు ఎక్కువ నేర్పుగా ఉన్నాయి. అందుకోసమే స్వరీకరించి వేస్తున్నాను. ఇది వీణ నేర్చుకొనేవారికే కాకుండా గాత్రం నేర్చుకొనేవారికీ ఉపయోగపడుతుందని నా నమ్మిక. ఈ రికార్డు నంబరు GE 22794 దీని గురించి ఏమైన సందేహాలుంటే కవరుమీద 'స్వరపాఠం' అని స్పష్టంగా వ్రాసి, ఇరవై అయిదు నయాపైసల తపాలాబిళ్ల జతపరచి పంపండి వెంటనే జవాబు వ్రాస్తాను.]

## రికార్డు పార్టు 1

సామజవరగమన – హిందోళం – ఆది — కృతికర్త శ్రీ త్యాగరాజస్వామి

పల్లవి: 1. సా మగ సా సనిదా ని ని | సా ; | ; ; ||
సా మ జ వ ర గమ | నా | – – ||

2 డిటో డిటో | సా, స | మ గ మా ||
డిటో డిటో | నా సా | , ధు హృత్ ||

3. మగసగ – మగ సా – సని ధా ని ని | సా , స | మ గ మ ద ని ||
సా – – – మ. జ వ – ర గమ | నా , సా | , ధు హృ త్సా ||

4. సా నిదదా మా గగ సా , ధ ని | సా , స | మ గ మ ద ని ||
మ జ వ ర గమ | నా , సా | – ధు హృ త్సా ||

5. గ గ స ని స ని ద మ డిటో | సా , స | మ గ మా ||
– – మ జ డిటో | నా , సా | – ధు హృ ||
సా , స మా , మ దా. ని ద ని స ని | సా , స స నిని ద | దదమా గమదని ||
త్సార సాబ్జ పాల కా , ల | తీ త వి ... | ఖ్యా త ... ||
స ని ద ని ద మ ద మ గ మ గ స ధ ని | సా , స | మ గ మా ||
సా – – మ – – జ – – వ – ర గ మ | నా సా – ధు హృ ||

(ఎ) సా , స మా , మ దా , ని ద ని స ని | సా , స స నినిద దదమా గమదని || పల్లవి 5వ సంగతి
త్సా ర సా బ్జ పా ల కా. ల | తీ త వి – – | ఖ్యా త – – – ||

(బి) గా, గ మా, మ దా, ని ద ని స ని | సా, స – సా మ గ | మగసా నిదని ||
త్సార సా బ్జ పాల కా ల | తీత విఖ్యా | – – – త ||
సాగసిసా – నీ స ని నీ – దానిద దమగస ధని | సా , స | మ గ మా ||

↑ సా మ జ వరగమ | నా సా | – ధుహృ ||
సగమ – గమద – మదని – దనిస – దనిసగ | సా, స. సనిదని సనిదమ గమగని ||
త్సా ర సాబ్జ పా. ల కా. ల | తీ త వి ... | ఖ్యా త ||
సనిద నిదమ దమగ మగస ధని | సా, స | మగ గదమదమా ||
సా మ జ వ. ర. గమ | నా – | – – – – – ||

↓ మగగా గమగా సా దా | సా | ; ; ; ; ||
V ఆ – – – – – – – – – – – ||

## రికార్డు పార్టు – 2

అనుపల్లవి: (1) ;, సా మ నీ గా మా, ద సా | ని ద దా ; ని ని | సా, ని సస ||
సా మ ని గ మ జ సు | ధా మయ | గా న వి ||

(2) ;, సా మా నీ గా మా దా స | డిటో | సమగమగా సనిసా ||
సా మ ని గ మ జ సు | డిటో | గా నవి ||
సా, గ స ని సా స ని దా ద ని స స | స ని ని ని – నిదదద | దమమమ గమదని ||
చా – క్ష ణ గు ణ శీ ల ద | యాల – వా – ల | మాం – పా ల ||
సా, సామానీగా మా దా స | నిదదా , నిని | సమగమసా సనిసా ||

సా, గసనిసానిదా దనిసనిసి । నిసగసనిని — దనిసని దద । మదనిదమమ గమదని ॥ (పల్లవి
చ తు ర గు ణ శీ ల ద । యా ల — వా ల । మాం పాలయ॥ ఆఖరి పంక్తి)

చరణం : ;, మా మ మా మా మగగస, గమా । ; గ మ దా మా । గ పా గ మా ॥
వే ద శి రో మా తృజ । స — — — । ప్త స్వ ర ॥
మదగ డిటో । ; గ మ ద ని సా । గస నిదదా, మమా ॥
డిటో స — — — — । — — ప్త — స్వ ర ॥
; గ ద మా , గ పా ; ని గ పా, ధప్త్తి । పా , ప । మ గ మా
నా దా చల దీ । పా స్వీ । కృ త

(1) ; గమాదనీ సి సి , నిదదాని । సా, ని । సా, ని । సా, ని దమ దమ ॥
యాదవ కుల ము ర । ళీ — వా । ద న ॥
మగగా డిటో డిటో । డిటో — డిటో । ద ని సి ని ద మ ద మ ॥
డిటో డిటో । డిటో — డిటో । ద — — — న — — — ॥
మగగ గా మాదానీ సాన్నిదదాని । సాసా । సిమగమగా సినిసా ॥
యాదవ కులము ర । ళీ వా । ద — — — న — వి ॥
; సిమామ మగమని సినీససా । సి ని ని ని — నిదదద । దమమమ — గమదని ॥
నో ద మో హనకర । త్యా గ — రాజ । వం ద — నీ — య ॥
సా, గామాదానీసా నిదదాని । సాసా । సిగమద మగసా ॥
యాదవకుల ము ర । ళీ వా । ద — — — న — వి ॥
; సిమామ మగమగ సినీససా । నిసగసనిని — దనిసనిదద । మదనిదమమ — గమదని ॥
నో ద మో హన క ర । త్యా గ — రా జ । వం ద — నీ య ॥

ఈ గుర్తు ఉన్న భాగము తిరిగి పాడవలెను. తర్వాత

(స్వరాలు)

(1) సా, ని ద దా మ గ గ పా, ద నీ । పా ; । , మ ద ని ॥పల్లవి
పా మ — జ వర గమ । నా ; ।
(2) ; ; ; ; — — — । ; , సి । గి మ ద ని ॥పల్లవి
(3) ; ; ; ; । ; , గ । ప ని పా ॥
ద మ గ మా, మ । ద ని సా । , మ ద ని ॥పల్లవి
(4) । ; , గా ప ని ద । ని సా పగమదని ॥ పల్లవి
(5) । గమదనిపా — మద । ని సా ద ని సా ని॥ పల్లవి
(6) । పా, గా, మా । , మ గ ప గా , మ ॥
; దా, సినిద — నీ, సా, గా । , మ గి ని సా, ప । ని ద మా, మ ద ని ॥పల్లవి
(7) । । ; , నీ సి ని ని ॥
సా, సా, సా; , ని సి గి సి ని । సా, సా, సా । ; , నీ సి ని ని ॥
సా సి ని సి గి సి ని సా సి గా మ ద ని । సా సి ని గి సి ని సి । దా మ ద ని గి సి ద ॥
, మసినిదా — మ ని దా — మ దా మ గ ప । , మ గ ద మ ని ద సి । ని గిసిమగిసి ని సి ॥
సిమా గా — సిగాసా — ని సా నీ — సి । మగిసనీ — గిసి ని । దనీ — ద మ ద ని సి ॥
సిగాసా — ని సా నీ — ద నీ దా — సి । గిసి ని దా — సి ని ద । మ దా — ని ద మ గ ప ॥
పగామా — గమాదా — మదానీ — ప । గమదనీ — సిగిమ । దనీ — పగమదని ॥
సా, ని ద దా మ గ గ పా, ద నీ । పా , ప । మ గ మా ॥
పా మ జ వ ర గ మ । నా పా । ధు న్వాత్ ॥

తిరిగి ఈ గుర్తు గల భాగము పాడి ముగించవలెను.

సేకరణ: వి. ఏ. కే. రంగారావు.

Edited, Frinted and I ublished bv S. Radhakrishna at the AndhraPatrika Press; 6 &7 ThambuchettyStrete Madras 1. Chief Editor S Sambhu Prasad.


# తలనొప్పి వలన ప్రోగ్రాము పాడయేది...




# సారిడన్ 'రోష్'

## నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహము కలిగించును

సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా స్వస్థత కలిగించును. తలనొప్పి, ఒంటినొప్పి, పంటినొప్పి, జ్వర చిహ్నములు, మామూలు అస్వస్థతలకు సారిడన్ వేసుకోండి. పెద్దవారికి 1 బిళ్ళ; పిల్లలకు ¼ నుండి ½ బిళ్ళ వరకు.




ఒకే సారిడన్ బిళ్ళ చాలును

ఒక బిళ్ళ ఖరీదు 13 నయా పైసలు

'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

Regd No. 4479. ANDHRA SACHITRA VARA PATRIKA.



జయలలిత

అంద మైన ముఖ వర్చస్సునకు
ఎక్కువ కాలం నిలిచే పరిమళమునకు

# రెమీ

## టాల్కమ్ పౌడర్